

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 | సంచిక : 15 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 12-01-2026 | పేజీలు :12 | వెల :03/-


## కొందరు అసూయతో కలలు కంటున్నారు.కానీ అమరావతి అన్‌స్టాపబుల్: సీఎం చంద్రబాబు



# గాలిపటాలు ఎగరేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

పల్లె వెలుగు




సంక్రాంతి పండగ సందర్భంగా ఎక్కడ చూసినా పిల్లలు, పెద్దలూ గాలి పటాలు ఎగురవేస్తుంటారు. ఈ మధ్య కొంతమంది వాడుతున్న మాంజా వల్ల పక్షులు, జంతువులకు మాత్రమే కాదు.. మనుషుల ప్రాణాలకూ ప్రమాదం పొంచి ఉంది గాలిపటాలు ఎగరేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సంక్రాంతి వచ్చిందే తుమ్మెదా.. సరదాలు తెచ్చిందే తుమ్మెదా' అంటూ వచ్చే పాట గుర్తుంది కదా.. సంక్రాంతి అంటేనే సరదాలు, సంబరాలు. దేశ విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలు తమ స్వగ్రామాలకు చేరుకొని ఎంతో ఆనందంగా ఈ పండుగ జరుపుకుంటారు. ముగ్గులు, కోడి పందేలు, పిండి వంటలు, భోగి మంటలు వీటన్నింటిలోకి సంక్రాంతి స్పెషల్ ఏటంటే పతంగులు ఎగరవేయడం. సంక్రాంతి పండుగ అంటే పతంగుల పండగని అంటారు. పతంగులు అంటే పెద్ద వాళ్లు సైతం చిన్నపిల్లలుగా మారిపోయి గాలి పటాలు ఎగరవేస్తారు. పండగ వారం రోజులపాటు ఆకాశం రంగుల హరివిల్లుగా మారిపోతుంది. ఒకప్పటి సంగతి ఏమో కానీ.. ఇటీవల సంక్రాంతి అంటే జనాలు భయపడే పరిస్థితి ఏర్పడింది. దీనికి కారణం పతంగులు ఎగురవేసేటప్పుడు వాడే మాంజా. దీని వల్ల పక్షులు, జంతువులతో పాటు మనుషులకూ ప్రమాదం జరుగుతోంది. పతంగులు ఎగురవేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటో తెలుసుకుందాం.నిషేధిత మాంజాలు వాడకండి:నైలాన్ లేదా సింథటిక్‌తో తయారు చేయబడిన మాంజాలను ప్రభుత్వం పూర్తిగా నిషేధించింది. ముఖ్యంగా(నైలాన్/సింథటిక్)తో తయారు చేయబడిన చైనా మాంజా అస్సలు తెగదు. ఈ మాంజా పక్షుల రెక్కలకు తగిలి చనిపోతున్నాయి. మనుషులకూ ప్రమాదంగా మారుతోంది. పతంగులు కేవలం కాటన్ (నూలు) దారాలతోనే ఎగురవేయాలి. ప్రభుత్వాలు వీటిపై అవగాహన కల్పిస్తున్నా కొంతమంది అదే పనిగా చైనా మాంజా వాడుతున్నారు. ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారు. ముఖ్యంగా ద్విచక్రవాహనాలపై వెళ్లే వారికి చైనా మాంజాలు మృత్యు శకటాలుగా మారుతున్నాయి. తెగిపోయిన గాలి పటాల ధారం గాల్లో తేలుతూ ఉంటుంది. బైక్ పై వేగంగా వెళ్లేవారికి తగిలి తీవ్రగాయాలు అవుతున్నాయి. ముఖ్యంగా ముఖం, గొంతు భాగాలకు తీవ్ర ప్రమాదం పొంచి ఉంది. అందుకే ఆయా భాగాలను హెల్మెట్, స్కార్ఫ్ వంటి వాటితో కవర్ చేసుకోండి.

# రెండేళ్లలో చేసిన మోసం చాలు పాలనపై దృష్టి పెట్టు: సీఎంకు కేటీఆర్ హితవు

.హైదరాబాద్, జనవరి 11: పల్లె వెలుగు




కేసీఆర్ చేసిన అప్పు ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేశారని కేటీఆర్ వివరించారు. కేసీఆర్ చేసిన ఈ ఖర్చంతా మన కళ్ల ముందు కనబడుతుందని ఆయన పేర్కొన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దిగే నాటికి రాష్ట్రంలో రూ. 3.5లక్షల కోట్లు అప్పు ఉందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన ఈ అప్పులతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించామని ఆయన సోదాహరణగా వివరించారు. ఈ అప్పుల విషయంలో తమపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పార్టీ కేడర్‌ను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు.రాష్ట్ర ప్రజల ఆస్తులు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయంటే అందుకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమంటూ రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు కేటీఆర్. ఈ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయడం లేదని ఈ సందర్భంగా కేటీఆర్ ఆరోపించారు. ఈ హామీలు ఎందుకు అమలు చేయడం లేదంటూ నిన్నమొన్నటి వరకు ప్రశ్నిస్తే.. సీఎం రేవంత్ రెడ్డి నవ్వేవారని.. ఇక్కడ లంకెబిందెలు ఉంటాయని తాను వచ్చానని.. కానీ అవి ఇక్కడ లేవని రేవంత్ చెప్పారని కేటీఆర్ మండిపడ్డారు.

# పవన్ కళ్యాణ్ అరుదైన ఘనత



హైదరాబాద్ : జనవరి 11: పల్లె వెలుగు

ప్రముఖ నటుడు, ఏపి ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అరుదైన ఘనత సాధించారు. ప్రాచీన జపనీస్ కత్తిసాము కళ 'కెంజెట్సు'లో అధికారికంగా ప్రవేశం పొంది అంతర్జాతీయంగా గౌరవం పొందారు. మూడుదశాబ్దాలకు పైగా సాగించిన సాధన, పరిశోధన,అంకితభావానికి నిదర్శనంగా ప్రపంచ స్థాయి గుర్తింపు లభించింది. జపాన్ సంప్రదాయ యుద్ధకళల్లో అత్యంత గౌరవనీయమైన సంస్థలలో ఒకటైన 'సోగో బుడో కన్‌రి కై' నుంచి ఆయనకు ఫిఫ్త్ డాన్ (ఐదో డాన్) పురస్కారం లభించింది. జపాన్ వెలుపల 'సోకే మురమత్సు సెన్సై'లోని 'టకెడా షింగెన్ క్లాన్‌లో ప్రవేశం పొందిన తొలి తెలుగు వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు. గోల్డెన్ డ్రాగన్స్ సంస్థ ఆయనకు 'టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్' అనే విశిష్ట బిరుదు అందించింది. ప్రముఖ బుడో నిపుణుడు హాన్షి ప్రొఫెసర్ డాక్టర్ సిద్ధిక్ మహ్మూదీ మార్గదర్శకంలో పవన్‌కళ్యాణ్ 'కెండో'లో సమగ్ర శిక్షణ పొంది, ఉన్నత స్థాయి సాంకేతిక నైపుణ్యం పొందారు.

# రేపే నింగిలోకి పీఎస్ఎల్వీ-సీ62

జనవరి 11: పల్లె వెలుగు

ఇస్రో మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి సిద్ధమైంది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్–షార్ నుంచి సోమవారం. సూళ్లూరుపేట/తిరుమల, ఇస్రో మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి సిద్ధమైంది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్–షార్ నుంచి సోమవారం ఉదయం 10.17 గంటలకు పీఎవీసఎల్వీ–సీ62 రాకెట్‌ను ప్రయోగించనుంది. దీని ద్వారా అధునాతన భూపరిశీలన ఉపగ్రహం ఈవోఎవీస–ఎన్1తో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలను రోదసిలోకి పంపనుంది. కొత్త ఏడాదిలో ఇస్రోకు ఇదే తొలి ప్రయోగం. ఈ ప్రయోగానికి సంబంధించిన కౌంట్‌డౌన్‌ను 22 గంటల ముందు అంటే.. ఆదివారం మధ్యాహ్నం 12.17 గంటలకు ప్రారంభించనున్నారు. కౌంట్‌డౌన్ ముగియగానే సోమవారం ఉదయం 10.17 గంటలకు షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పీఎవీసఎల్వీ–సీ62 రాకెట్ నిప్పులు చిమ్ముతూ నింగిలోకి ఎగరనుంది. కౌంట్‌డౌన్ ముందు ప్రయోగ వేదికపై ఉన్న రాకెట్‌కు తుది దశ పరీక్షలు నిర్వహించి, ప్రీ కౌంట్‌డౌన్ నిర్వహించారు. పీఎవీసఎల్వీ–సీ 62 ప్రయోగం విజయవంతం కావాలని ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ శనివారం శాస్త్రవేత్తలతో కలిసి తిరుమల శ్రీవారిని, శ్రీకాళహస్తీశ్వర స్వామిని, సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీవారి పాదాల చెంత ఉపగ్రహం నమూనాను ఉంచి పూజలు చేశారు. ఇస్రో చైర్మన్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు ప్రయోగించిన ఉపగ్రహాల్లో ఈవోఎవీస–ఎన్ 1 అత్యంత అధునాతనమైదని, వాతావరణ మార్పులు, పర్యావరణ పరిశోధన నిమిత్తం దీనిని కక్ష్యలోకి పంపుతున్నామన్నారు. దీంతో పాటు పంపే మిగతా 15 ఉపగ్రహాలనూ ధ్రువ కక్ష్యలోకి రాకెట్ ప్రవేశపెడుతుందన్నారు. వీటిలో 8 విదేశీ ఉపగ్రహాలున్నాయని పేర్కొన్నారు. వీటితో భారత్ నుంచి ఇప్పటి వరకు ప్రయోగించిన విదేశీ ఉపగ్రహాల సంఖ్య 442కి చేరుతుందని తెలిపారు.



# క్యూబాకు ట్రంప్ వార్నింగ్!




జనవరి 11: పల్లె వెలుగు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ క్యూబాకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. వెనెజువెలా నుంచి ఇకపై ఒక్కపైసా కూడా రాదని తేల్చి చెప్పారు. ఆలస్యం కాకమునుపే తమతో డీల్ కుదుర్చుకోవాలని అన్నారు. ఆ కాలం ముగిసింది.. వెంటనే మాతో డీల్ కుదుర్చుకోండి. వెనెజువెలా మిత్రదేశం క్యూబాకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం వార్నింగ్ ఇచ్చారు. వెనెజువెలా నుంచి ఇకపై క్యూబాకు పైసా కూడా అందదన్నారు. వెనెజువెలా ముడి చమురు చుక్క కూడా చేరదని తేల్చి చెప్పారు. ఇకపై క్యూబా ఒప్పందాలు అమెరికాతోనేనని కూడా అన్నారు. ఆలస్యం కాకమునుపే తమతో డీల్ కుదుర్చుకోవాలని తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్ ద్వారా ట్రంప్ హెచ్చరించారు ఇప్పటివరకూ వెనెజువెలా నుంచి ముడిచమురు, డబ్బు క్యూబాకు చేరాయని ట్రంప్ చెప్పారు. ఇందుకు బదులుగా వెనెజువెలా నియంతలకు క్యూబా భద్రతను కల్పించిందని అన్నారు. ఇకపై ఇలాంటివి సాగవని చెప్పారు. వెనెజువెలా ప్రజలకు ఇకపై అమెరికా అండగా ఉంటుందని చెప్పుకొచ్చారు. క్రిమినల్స్, వసూళ్లకు పాల్పడే వారి రక్షణ వెనెజువెలాకు అవసరం లేదని అన్నారు. కాబట్టి, చేతులు కాలక ముందే క్యూబా మేల్కొని అమెరికాతో డీల్ కుదుర్చుకోవాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఆంక్షలను తట్టుకునేందుకు క్యూబా, వెనెజువెలాలు ఇప్పటివరకూ కలిసి నడిచాయి. అయితే, మదురోను అమెరికా సైన్యం అదుపులోకి తీసుకోవడం, వెనెజువెలా వ్యవహారాలన్నీ ఇకపై తమ కనుసన్నల్లోనే అని చెప్పడంతో క్యూబాకు చిక్కులు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ హెచ్చరికలకు మరింత ప్రాధాన్యం పెరిగింది.అమెరికా అకౌంట్స్‌లోని వెనెజువెలా ముడిచమురు నిధులకు రక్షణగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా కీలక ఆదేశాలు జారీ చేశారు. కోర్టు కేసులు, ఇతర చర్యల ద్వారా ఈ నిధులను దారి మళ్లించకుండా ఆదేశాలు జారీ చేశారు. ఈ నిధులకు రక్షణ కల్పించడం వెనెజువెలా స్థిరత్వానికి, అమెరికా విదేశాంగ విధానానికి కీలకమని పేర్కొన్నారు. తమ ముడి చమురు అమ్మకాల ద్వారా వచ్చే రాబడిపై పూర్తి హక్కులు వెనెజువెలావే! అయితే, భద్రతా కారణాల రీత్యా నిధులను అమెరికా ట్రెజరీ అకౌంట్స్‌లో పెట్టారు.

# గండికోట ఉత్సవాలు 2026 ఘనంగా ప్రారంభం

జనవరి 11: పల్లె వెలుగు




శోభాయాత్రతో సరికొత్త వైభవం! కడప జిల్లా గండికోట ఉత్సవాలు ఈ సాయంత్రం శోభాయాత్రతో ప్రారంభమయ్యాయి. గండికోట సాంస్కృతిక, చారిత్రక వైభవాన్ని ఈ శోభాయాత్ర ప్రతిబింబించింది. పురాతన రాచరిక సంస్కృతిని గుర్తుచేసే వేషధారణలు, సంప్రదాయ కళారూపాలు, జానపద నృత్యాలు ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గండికోట ఉత్సవాలు 2026 ఘనంగా ప్రారంభం..కడప, జనవరి 11: కడప జిల్లాలోని ప్రపంచ ప్రసిద్ధి చెందిన గండికోట (భారతదేశ గ్రాండ్ కాన్యన్)లో నేటి నుంచి (జనవరి 11 నుంచి 13 వరకు) నిర్వహిస్తున్న గండికోట ఉత్సవాలు 2026 ఘనంగా మొదలయ్యాయి. ఈ సాయంత్రం నిర్వహించిన శోభాయాత్రతో ఉత్సవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ యాత్ర గండికోట చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని అద్భుతంగా ప్రతిబింబించింది. 2.పురాతన రాచరిక సంస్కృతిని గుర్తుచేసే రాజకీయ వేషధారణలు, సంప్రదాయ కళారూపాలు, జానపద నృత్యాలు, రంగురంగుల ఆకర్షణలతో శోభాయాత్ర అద్భుతంగా సాగింది. కుటుంబ సమేతంగా తరలివచ్చిన స్థానికులు, పర్యాటకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పిల్లల సిరప్ అల్మాంట్-కిడ్‌ను వాడొద్దు



2

# పల్లె వెలుగు

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సోమవారం 12-01-2026

## ప్రతి విద్యార్థి విజయం వెనుక ఉపాధ్యాయుల కృషి ఉంటుంది ఎంపీ బస్తిపాటి నాగరాజు






పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ప్రతి విద్యార్థి విజయం వెనుక ఉపాధ్యాయుల కృషి ఎంతగానో ఉంటుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు... ఖ్యాతి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచ్చిత శిక్షణ పొంది డిఎస్సీ లో వ్యాయామ ఉపాధ్యాయులగా ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయుల విజయోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు..సిల్వర్ జూబ్లీ కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతనంగా ఉపాధ్యాయులగా ఉద్యోగాలు పొందిన వారిని ఎంపీ అభినందించారు...ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ సమాజంలో ఎవరికి దక్కని గౌరవ మర్యాదలు ఒక్క ఉపాధ్యాయులకే దక్కుతాయన్నారు. ఉపాధ్యాయులు తమ వృత్తి ని నీతి నిజాయితీలతో నిర్వర్తించి విద్యార్థుల భవిష్యత్తు ను బంగారు బాటగా మలచాలని సూచించారు...ఈ కార్యక్రమంలో సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రిన్సిపల్ ఆది నారాయణ రెడ్డి, రామకృష్ణ డిగ్రీ కళాశాల చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఖ్యాతి స్టడీ సర్కిల్ వ్యవస్థాపకులు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ కుమార్తె నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల ఎస్ఎన్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన నంద్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ మాబునిసా కుమార్తె నిశ్చితార్థ వేడుకలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు.ఈ శుభకార్యానికి విచ్చేసిన మంత్రి ఫరూక్ కి చైర్‌పర్సన్ కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ కాబోయే వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృపాకర్ , ఉర్దూ డిఐ అసముద్దీన్ మరియు స్థానిక నాయకులు, ప్రముఖులు మరియు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన నంద్యాల జిల్లా పోలీసులు






పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

స్వాతంత్ర్య సమరయోధుడు, ధైర్య సాహసాలకు ప్రతీక అయిన వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు మాట్లాడుతూ, వడ్డే ఓబన్న సామాజిక న్యాయం, స్వాతంత్ర్య స్ఫూర్తితో ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని ఆయన ధైర్యం, త్యాగం నేటి తరాలకు ఆదర్శప్రాయమని తెలిపారు. సామాజిక సమానత్వం, న్యాయం కోసం వారు చేసిన పోరాటం ప్రతి ఒక్కరినీ ప్రేరేపించేదిగా ఉందని అన్నారు. వడ్డే ఓబన్న ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ తో పాటు జిల్లా సాయుధబలగాల డి ఎస్ పి శ్రీనివాసులు , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్, సురేష్ బాబు,జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొని వడ్డే ఓబన్న సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు.

## పేదలకు పని కల్పించడమే ధ్యేయం

పల్లె వెలుగు

పేదలకు పని కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం అన్నారు. స్థానికంగా ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకంను మెరుగు పరుస్తూ వీబీజీరాంజీ వికసిత్ కేంద్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం అన్నారు. స్థానికంగా ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

## సంక్రాంతి వేళ పందెంల జోలికెళ్తే కఠిన చర్యలు: కర్నూలు జిల్లా డీఐజీ విక్రాంత్ పాటిల్ హెచ్చరిక

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని, పండుగ ముసుగులో కోడి పందెంలు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని కర్నూలు రేంజ్ డీఐజీ, జిల్లా ఇన్‌ఛార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హెచ్చరించారు. ఆదివారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.ప్రధానాంశాలు:నిషేధిత క్రీడలు: కోడి పందెంలు, పేకాట, గుండాట వంటి జూద క్రీడలు జిల్లావ్యాప్తంగా పూర్తిగా నిషేధించబడ్డాయి.సాంప్రదాయానికే ప్రాముఖ్యత: పండుగ పూట కేవలం సంప్రదాయబద్ధమైన క్రీడలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలని, చట్టవిరుద్ధమైన పనులకు దూరంగా ఉండాలని సూచించారు.గట్టి నిఘా: జిల్లా కేంద్రంతో పాటు అన్ని పట్టణాలు, గ్రామాలు మరియు శివారు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పందెంలు నిర్వహించినా లేదా వాటిని ప్రోత్సహించినా కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు."సంక్రాంతి పండుగ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక. దానిని జూదం, పందెంలతో కలుషితం చేయవద్దు. చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాం." శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ప్రజలకు విజ్ఞప్తి:జిల్లాలో ఎక్కడైనా కోడి పందెంలు, పేకాట లేదా ఇతర జూద క్రీడలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే



కింది నంబర్లకు సమాచారం అందించాలని కోరారు:డయల్ 112 లేదా 100లేదా మీ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు.సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని డీఐజీ ఈ సందర్భంగా తెలిపారు.

## దివ్యాంగుల సేవలు ఆదర్శనీయం వెదుర్ల రామచంద్ర రావు

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో

నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నంద్యాల పట్టణంలోని జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు సౌజన్యంతో 20 మంది దివ్యాంగులకు రూ.15 వేల విలువైన నెలవారీ మందులను పంపిణీ చేశారు.సంఘం అధ్యక్షులు రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వెదుర్ల రామచంద్రరావు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వెదుర్ల రామచంద్రరావు మాట్లాడుతూ, గత 24 సంవత్సరాలుగా నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులకు అందిస్తున్న సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న దివ్యాంగులకు గత 20 సంవత్సరాలుగా నిరంతరం నెలవారీ మందులు అందజేయడం ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతుండటం అభినందనీయమన్నారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమం కోసం సంఘం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. నంద్యాల లయన్స్ క్లబ్, నంద్యాల ఐఎంఏ వైద్యులు, పట్టణ ప్రముఖుల సహకారంతో గత 24 ఏళ్లుగా వేలాది



మంది దివ్యాంగులకు వైద్య సహాయం, అవసరమైన సాయాన్ని అందించగలిగామని చెప్పారు. భవిష్యత్తులోనూ ఈ సేవలు మరింత విస్తృతంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఇదే కార్యక్రమంలో హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న సుష్మ, వచ్చే నెల దివ్యాంగులకు నెలవారీ మందుల కొనుగోలుకు ఉపయోగపడేలా రూ.9 వేల విరాళాన్ని జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘానికి అందజేశారు. ఆమె సేవా మనసునుఅభినందించారు.ఈ సందర్భంగా గత రెండు దశాబ్దాలుగా దివ్యాంగులకు నిరంతరం సహకారం అందిస్తున్న వెదుర్ల రామచంద్రరావు, వర్ధంశెట్టి రాజారామ్‌తో పాటు ఈరోజు విరాళం అందజేసిన సుష్మను జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం తరఫున ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రమణయ్య, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్, దివ్యాంగుల



ఉద్యోగుల విభాగం అధ్యక్షులు కిషోర్, కళారాధన కార్యవర్గ సభ్యులు శివరామిరెడ్డి, బాలచంద్రుడు, సుష్మ, కార్యాలయ కార్యదర్శులు అలా మధు, వెంకటేశ్వర్లు, సూర్య తదితరులు పాల్గొన్నారు. వక్తలు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా గత రెండు దశాబ్దాలుగా దివ్యాంగులకు నిరంతరం సహకారం అందిస్తున్న వెదుర్ల రామచంద్రరావు, వర్ధంశెట్టి రాజారామ్‌తో పాటు ఈరోజు విరాళం అందజేసిన సుష్మను జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం తరఫున ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రమణయ్య, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్, దివ్యాంగుల ఉద్యోగుల విభాగం అధ్యక్షులు కిషోర్, కళారాధన కార్యవర్గ సభ్యులు శివరామిరెడ్డి, బాలచంద్రుడు, సుష్మ, కార్యాలయ కార్యదర్శులు అలా మధు, వెంకటేశ్వర్లు, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సంక్షేమ సమైఖ్య మరియు నంద్యాల చిరంజీవి ఫ్యాన్స్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలో మొదటి విజేత బహుమానం అందజేసిన 36 వ వార్డ్ టీడీపీ ఇంచార్జ్ మారుతి ప్రసాద్







పల్లె వెలుగు నంద్యాల రూరల్.

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమైఖ్య మరియు నంద్యాల చిరంజీవి ఫ్యాన్స్ వారి ఆధ్వర్యంలో నంద్యాలలోని మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్ నందు సంక్రాతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించటమైనది. ఈ పోటీలలో 110 మంది మహిళలు పాల్గొని రంగు రంగుల ముగ్గులను వేసారు.ఈ పోటీలలో మొదటి బహుమతి శుబాషిని ద్వితియ బహుమతి మం. సిందు,తృతీయ బహుమతి వై.లక్ష్మి లక్ష్మి శిరిష,చతుర్త బహుమతి జి. శ్రీలక్ష్మి,పంచమ బహుమతి ఎన్.మల్లికతొ పాటు పాల్గొన్న ప్రతి మహిళకు చిరంజీవి సినిమా మన శంకర వరప్రసాద్ సినిమా టికెట్‌లను ప్రొత్సాహక బహుమతులుగ అందించడమైనది. ఈ కార్యక్రమంకు ముక్య అతిదులుగ ప్రతాప్ తియేటర్ ప్రొప్రైటర్ వి.ప్రతాప్ రెడ్డి,రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు గాలి శ్రీనివాస్ , 36 వార్డు టీడీపీ ఇంచార్జ మారుతి ప్రసాద్ పాల్గొని బహుమతులను అందజేసారు.ఈ కార్యక్రమంలొ రాష్ట్ర కార్యదర్శి నగరడోణ సుధీర్,రాష్ట్ర రాజకీయాల కన్వీనర్ యాదవల్లి విశ్వనాధ్,శాంతి,ప్రబాకర్ శర్మ,పసుపులేటి ప్రసాద్,శ్రీనివాసగౌడ్,నవీన్,నందాలాల్,సత్యనారాయణ,మల్లిక తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో పల్గొన్న ప్రతి మహిళలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.

సోమవారం 12-01-2026

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499



## నంద్యాల జిల్లాలో 04 పోలీసు స్టేషన్ ల పరిదులలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్

**సరైన ధ్రువపత్రాలు లేని 25 మోటార్ సైకిళ్లు, 77 క్వాటర్ బాటిల్లు,02 బీర్లు, 25 లీటర్ల నాటుసారాయి స్వాధీనం చేసుకోవడంతో పాటు 200 లీటర్ల బెల్లం ఊట ద్వంశం. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక.**

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.
నంద్యాల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా మరియు ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు 04 పోలీసు స్టేషన్ ల పరిదులలో అనగా నంద్యాల తాలూకా,ముచ్చుమర్రి, నందికొట్కూర్ టౌన్,ఆత్మకూరు టౌన్ పోలీసు స్టేషన్ ల పరీదులలో ఆయా పోలీసు అదికారులు ఆరి సిబ్బంది సహాయంతో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అనుమానితులు, నేరచరిత్ర గలవారు,రౌడీషీటర్లు మొదలగు వారి ఇళ్లలో సోదాలు నిర్వహించి అక్రమ మద్యంతో పాటు సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.



ఇందులో సరైన ధ్రువపత్రాలు లేని 25 మోటార్ సైకిళ్లు, అక్రమ మద్యం 77 క్వాటర్ బాటిల్లు,02 బీర్లు, 25 లీటర్ల నాటుసారాయి స్వాధీనం చేసుకోవడంతో పాటు కేసులు నమోదు చెయ్యడం జరిగింది.మరియు 200 లీటర్ల బెల్లం ఊట ద్వంశం చెయ్యడం జరిగింది.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాలను నివారించడమే లక్ష్యంగా మరియు ఎలాంటి గొడవలు అల్లర్లు జరగకుండా నివారించుటకు, పోలీసులు ప్రజల కొరకు ఉన్నారనే భరోసా కల్పించడం కొరకు ఈ కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ లు తరచూ నిర్వహించడం జరుతుందని పోలీసు అదికారులు తెలిపారు.అనంతరం ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ఎలాంటి గొడవలకు అల్లర్లకు వెళ్లకుండా ఐకమత్యంగా జీవించాలని,



ఏదైనా సమస్య ఉంటే ముందుగా పోలీసు వారిని సంప్రదించాలని తద్వారా సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉందని మరియు ప్రస్తుతం సమాజంలో జరిగే సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలు మరియు చిన్న పిల్లలపై జరిగే నేరాల గురించి అప్రమత్తంగా ఉండాలని మరియు కొత్త చట్టలపై అవగాహన కల్పించడం జరిగింది.అత్యవసర సమయంలో వినియోగించవలసిన టోల్ ఫ్రీ నంబర్ల గురించి అనగా మహిళలకు వివరిస్తూ చైల్డ్ మ్యారేజ్ కు సంబంధించి 1098 , సైబర్ క్రైమ్ కు సంబంధించి 1930 , ఎమర్జెన్సీ డయల్ 100,112, నంబర్లకు కాల్ చేసి సహాయం పొందవచ్చునని తెలియజేశారు.

## జిల్లావ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలోని రౌడీషీటర్లకు,నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసు అధికారులు







**నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.**

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.
నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## పేదింటి మహిళల అభివృద్దే శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ లక్ష్యం



**శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ఛైర్పర్సన్ నాగిని రవి సింగా రెడ్డి**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
పేదింటి మహిళల అభివృద్దే శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ లక్ష్యం అని బ్యాంక్ ఛైర్పర్సన్ నాగిని రవి సింగా రెడ్డి పేర్కొన్నారు. గత 15 సంవత్సరాలుగా అనేక అడ్డంకులు, ఇబ్బందులు ఎదురైనా నిరంతరంగా పేదింటి మహిళల సాధికారతకు అభివృదికి తోడ్పాటు అందిస్తూ బ్యాంక్ ద్వార ఋణాలను అందిస్తున్నామని ఆమె తెలిపారు. ఆదివారం నంద్యాల పట్టణం శిల్పా సేవా సమితి కార్యాలయం ఆవరణంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ద్వార 161 మంది మహిళలకు 25లక్షల 67వేల రూపాయల విలువగల రుణాలను చెక్కుల రూపేణా బ్యాంక్ ఛైర్పర్సన్ నాగిని రవి సింగా రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శిల్పా మహిళా




సహకార్ బ్యాంక్ ఛైర్పర్సన్ మాట్లాడుతూ... రాష్ట్రంలో దిగ్విజయంగా గత 15 సంవత్సరాలుగా పేదింటి మహిళల అభివృద్దే లక్ష్యంగా తక్కువ వడ్డీతో రుణాలను అందిస్తున్నామని తెలిపారు. స్వలాభం లేకుండా నిస్వార్ధంగా మహిళల అభ్యున్నతిని కాంక్షించి నిర్వహిస్తున్నామని అన్నారు. ఒకరికోసం అందరూ, అందరికోసం ప్రతి ఒక్కరు పరస్పర సహకారం అందిస్తూ శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ సేవలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. రుణాలు తీసుకున్న వారు సకాలంలో చెల్లించాలని తెలిపారు. మంచి చేసే వారు నాయకులు ఐతే అందరికి మంచి చేకూరుతుంది పేర్కొన్నారు. కార్యక్రమంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, శిల్పా సేవాసమితి మేనేజర్ లక్ష్మీ నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## కానాల గ్రామంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు





పల్లె వెలుగు నంద్యాల రూరల్.
మన భారతీయ సంప్రదాయాలకు, సంస్కృతికి ప్రతిరూపమైన సంక్రాంతి పండుగను పురస్కరించుకొని, నంద్యాల మండలం కానాల గ్రామంలో ఆదివారం నాడు మహిళలకు ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది.గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పూదోట లింగావధూత స్వామి వారి మఠం ఆవరణలో ఈ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మహిళలు, యువతులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని మఠం ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో తీర్చిదిద్దారు. సంక్రాంతి శోభ ఉట్టిపడేలా వేసిన రకరకాల ముగ్గులు అందరినీ మంత్రముగ్ధులను చేశాయి. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా నంద్యాల కేశవరెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్ శిరీష, కో ఆర్డినేటర్ లలిత గార్లు వ్యవహరించారు. ముగ్గుల నాణ్యత, రంగుల కలయిక మరియు సృజనాత్మకత ఆధారంగా వారు విజేతలను ఎంపిక చేశారు. పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. అలాగే పోటీలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు.అనంతరం న్యాయనిర్ణేతలకు నిర్వాహకులు శాలువ మరియు మొమెంటో ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు యన్.శ్రీనివాసపాండే, సుధాకర్ రావు నిట్టూరు, కృష్ణమోహన్ రెడ్డి, యన్.మురలీధర్ తదితరులు పాల్గొని, సంప్రదాయాలను కాపాడుకోవడంలో మహిళల పాత్ర అభినందనీయమని కొనియాడారు.

## సూర్యనారాయణ స్వామి ఆలయంలో వైభవంగా 'కూడార్రై సేవ

**'108 పాయస పాత్రలతో స్వామివారికి నివేదన**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో
ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్థానిక శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో 'కూడార్రై సేవ'ను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి షోడశోపచార పూజలు నిర్వహించి, ప్రత్యేకంగా సిద్ధం చేసిన 108 పాయసాన్న పాత్రలను స్వామివారికి నివేదించారు.భక్తజన సందోహం:ఈ విశేష సేవా కార్యక్రమంలో సేవాకర్తలుగా ఎం.వి. లక్ష్మీ సత్యనారాయణ – మదన్మోహన్ లలిత దంపతులు, రమేష్ బాబు – నాగమణి దంపతులు పాల్గొన్నారు. వారితో పాటు ఆలయ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ టి. శివరామకృష్ణ – శ్రీదేవి దంపతులు, ట్రస్ట్ సభ్యులు మరియు మాతృ మండలి సభ్యులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ప్రసాద వితరణ:పండుగ వాతావరణంలో జరిగిన ఈ పూజా కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారి కృపకు పాత్రులైన భక్తులకు పూజానంతరం తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ధనుర్మాస మాస విశిష్టతను చాటుతూ జరిగిన ఈ కార్యక్రమం భక్తుల జయజయధ్వానాల మధ్య ఆధ్యాత్మిక శోభతో కొనసాగింది.

## శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ఘనంగా కూడార్రై ఉత్సవం



హనుమాన్ జంక్షన్ బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో వేంచేసి ఉన్న గోదాదేవి అమ్మవారికి ధనుర్మాసం లోకంలో భాగంగా నేడు కూడార్రై ఉత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని శ్రీ కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి పరుచూరి సుకన్య తెలియజేశారు. 108 పాత్రలలో ప్రత్యేకంగా తయారుచేసిన పాయసం ప్రసాదాన్ని గోదా రంగనాథ స్వామి వార్లకు నివేదించి గ్రామస్తులకు పంపిణీ చేసినట్లు తెలియజేశారు. ఆలయ ప్రధాన అర్చక స్వామి సామవేదం అరుణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరుచూరి రామకృష్ణ, కొల్లిపర రత్న మాణిక్యం, లింగం జ్యోతి, పరుచూరి వెంకటసుబ్బమ్మ, సామవేదం శివకుమారి, కొత్తపల్లి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
సోమవారం 12-01-2026

# టిడిపి కార్యదర్శికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన బుడ్డా



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 10 :**
బండి ఆత్మకూరు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొండమాల చలమయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కును శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు. వేల్పనూరు గ్రామంలో ఎమ్మెల్యే బుడ్డా స్వగ్రామంలో చలమయ్య ఈ మేరకు చెక్కును అందుకున్నారు. బి కోడూరు గ్రామానికి చెందిన చలమయ్య గత ఏడాది జూలై నెలలో పచ్చకామెర్ల వ్యాధికి గురయ్యారు. ఒక దశలో చలమయ్య డయాల్సిస్ చేసుకునే పరిస్థితి చేరుకొని ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డారు. తన ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని అభ్యర్థించారు. ఈ మేరకు ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లక్ష 18 వేల రూపాయలను మంజూరు చేయించారు. తనకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి చలమయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి కోడూరు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు బాలుడు కూడా పాల్గొన్నారు.

# ఉత్కంఠ భరితంగా ఆర్ జి ఎం క్రీడలు



**పాణ్యం జనవరి 11 పల్లె వెలుగు :**
మండలంలోని శాంతిరం ఆర్ జి ఎం ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న జేఎన్టీయూఏ అంతర్ కళాశాలల క్రీడలు ఉత్కంఠ భరితంగా సాగుతున్నాయి. ఆదివారం జరిగిన క్రీడల్లో క్రీడాకారులు ఉల్లాసంగా, ఉత్కంఠ భరితంగా క్రీడల్లో పాల్గొన్నారు. రగ్బీ, కబడ్డీ, బాస్కెట్ బాల్ తదితర క్రీడల్లో బాలబాలికలు పోటాపోటీగా పాల్గొన్నారు. జేఎన్టీయూఏ స్పోర్ట్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నారాయణరెడ్డి క్రీడలను, క్రీడాకారుల సౌకర్యాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఎన్టీయూఏ పరిధిలో 2024-25 సంవత్సరంలో మొట్టమొదటిసారిగా క్రీడాకారులు జాతీయస్థాయిలో ఒక బంగారు, వెండి, రెండు కాంస్యపతకాలను సాధించారన్నారు. వీరికి ప్రోత్సాహక బహుమతులుగా రూ.15వేలు, రూ.10వేలు, రూ. 5వేలునగదు బహుమతులను అందజేశామన్నారు. ఈ ఏడాది జేఎన్టీయూఏ పరిధిలోని క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికి అవసరమైన నిధులు రూ. 26 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎండి శివరాం,ప్రిన్సిపల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్, డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, జేఎన్టీయూఏ విశ్రాంత స్పోర్ట్స్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జోజి రెడ్డి, పిడి వెంకటేష్ చంద్రారెడ్డి, పి ఈ టి లు, సిబ్బంది పాల్గొన్నారు.

# 62 ప్రయోగానికి కొనసాగుతున్న కౌంట్‌డౌన్

**జనవరి 11 (పల్లె వెలుగు ):**

రేపు ఉ.10:17 గంటలకు 62రాకెట్ ప్రయోగం 1,485 కేజీల ఉపగ్రహాన్ని నింగికి పంపనున్న ఇస్రోభూపరిశీలన ఉపగ్రహాన్ని అన్వేషగా ఇస్రో నామకరణందేశ రక్షణ రంగానికి సంబంధించి సేవల కోసం ప్రయోగం



# ఈ నెల 12న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**అర్జీలు లో నమోదు చేసుకోవచ్చు.సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100.జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



**పల్లె వెలుగు నంద్యాల.**
ఈ నెల 12న (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో ద్వారా కూడా సమర్పించవచ్చన్నారు.అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు.అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు.అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

# పరిశుభ్రతతోనే ప్రజారోగ్యం









**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వ నాథ్‌లి 250 కి పైగా ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కల తొలగింపు 15 జెసిబిలతో 2వ విడత స్పెషల్ డ్రైవ్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**
నగర పరిశుభ్రతతోనే ప్రజారోగ్యం సాధ్యమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. 7, 12, 14 శానిటేషన్ డివిజన్ల పరిధిలోని 127 ఖాళీ స్థలాలతో పాటు నగర వ్యాప్తంగా 250 కి పైగా ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన పిచ్చి మొక్కల తొలగింపునకు 15 జెసిబిలతో ఆదివారం 2వ విడత స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. బళ్ళారి చౌరస్తా వద్ద కమిషనర్ జెండా ఊపి ఈ డ్రైవ్‌ను ప్రారంభించారు. అనంతరం షరీన్‌నగర్, వెంకటరమణ కాలనీ ప్రాంతాల్లో జరుగుతున్న శుభ్రత పనులను స్వయంగా పరిశీలించారు.వెంకటరమణ కాలనీలోని ఓ ఖాళీ స్థలంలో విస్తారంగా పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం పేరుకుపోవడంతో పాటు వియల్‌టి చెల్లించకపోవడం, మూడు సార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో, ఆ స్థలాన్ని పూర్తిగా శుభ్రపరచి నగరపాలక సంస్థ అవసరాలకు వినియోగించుకోవాలని శానిటేషన్, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్థలానికి పక్కనే ఉన్న ఓ ఆసుపత్రి నిర్వాహకులు ఆ స్థలంలో సి అండ్ డి వ్యర్థాలు, ప్రమాదకర వ్యర్థాలు వేయడాన్ని తీవ్రంగా పరిగణించారు. సంబంధిత ఆసుపత్రి యాజమాన్యంపై ట్రేడ్ లైసెన్స్ రద్దుకు సిఫారసు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో పేరుకుపోతున్న పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పుగా మారుతున్నాయని అన్నారు. దోమలు, పాములు, విషకీటకాలు విపరీతంగా పెరిగి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండాలంటే ఖాళీ స్థలాల శుభ్రత అత్యంత అవసరమని స్పష్టం చేశారు. అందుకే పిచ్చి మొక్కల తొలగింపునకు 2వ విడత స్పెషల్ డ్రైవ్‌ను క్రమబద్ధంగా చేపట్టామని తెలిపారు.2వ విడతలో తొలుత మూడు శానిటేషన్ డివిజన్ల పరిధిలో వంద శాతం ఖాళీ స్థలాల శుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చామని, అనంతరం నగర వ్యాప్తంగా మొత్తం 250 కి పైగా ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కల తొలగింపు, స్వచ్ఛత పనులు చేపట్టామని వివరించారు. ఖాళీ స్థలాల యజమానులు తప్పనిసరిగా తమ స్థలాలను పరిశుభ్రంగా ఉంచాలని, నిర్లక్ష్యం వహిస్తే నోటీసులు, జరిమానాలు, అవసరమైతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం నగరపాలక సంస్థ బాధ్యతతో పాటు ప్రజల సామూహిక బాధ్యత అని పేర్కొంటూ, ప్రజల సహకారంతోనే ఆరోగ్యకరమైన నగరంగా కర్నూలును తీర్చిదిద్దగలమని కమిషనర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ పవన్ కుమార్ రెడ్డి, టిపిఈ రాంమోహన్, శానిటేషన్ ఇంస్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తెలియని వ్యక్తులు ఏ వస్తువులు (తిను పదార్థాలు) ఇచ్చిన తీసుకోకూడదు







**-ఏఎస్పి ఉత్తర్వుల ప్రకారం హాస్టల్ పరిశీలించిన శక్తి టీం**

**నంద్యాల బ్యూరో. జనవరి 11 (పల్లె వెలుగు ):**
నంద్యాల పట్టణం వైయస్సార్ నగర్ లో స్టార్ సొసైటీ ద్వారా నిర్వహించబడుతున్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాసీయ బుడగ జంగాల పిల్లల హాస్టల్ ను నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, రఫీ, మహిళా పోలీస్ లక్ష్మీదేవి అను శక్తి టీం రాజశ్రీ ఏ ఎస్ పి జవాలి ఆల్ఫండ్స్ ఉత్తర్వుల మేరకు వైయస్సార్ నగర్ లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాసియా విద్యాలయ స్టార్ సొసైటీ హాస్టల్ ను విజిట్ చేసి సీసీ కెమెరాలు, వసతులను పరిశీలించగా అన్నియు బాగుగా ఉన్నవి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు తిను వస్తువులు ఇచ్చినచో తినరాదని పిలిచినచో వెళ్లరాదని, అమ్మాయిల పట్ల ఎవరైనా చెడుగా ప్రవర్తించిన టీచర్స్ గాని వార్డెన్ కు తెలియపరచవలయునని లేదా డయల్ 112 కాలుకు ఫోన్ చేయవలెనని పిల్లలకు చెప్పి చైతన్యపరచడం అయినది. ఈ కార్యక్రమంలో హాస్టల్ కరస్పాండెంట్ సుబ్బరాయుడు సారు మరియు వార్డెన్ నాగలక్ష్మి,



సిబ్బంది లక్ష్మీదేవి, మమత, కమలబి, సౌజన్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సోమవారం 12-01-2026

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499



# శ్రీశైలం ప్రాజెక్టు విధి విధానాలను అమలు చేయండి

గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం తక్షణమే చేపట్టండి.తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా ప్రాజెక్టుల ఆయకట్టుకు నీరు అందించే నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వండి.రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న ప్రత్యేక ప్యాకేజీ నిధులను రాయలసీమలో చెరువులు అభివృద్ధికి మాత్రమే వినియోగించండి. శ్రీశైలం ప్రాజెక్టు నుండి విద్యుత్ ఉత్పత్తి పేరుతో రాయలసీమ నీటి హక్కులను కాలరాయకండి.బొజ్జా దశరథరామిరెడ్డి.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

రాజకీయాలకతీతంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో నీటిని సద్వినియోగం చేసుకోవాలన్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రుల ప్రకటనను స్వాగతిస్తున్నామని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామి రెడ్డి తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో నీటిని సద్వినియోగం చేసుకుందాం అంటూనే, "రాయలసీమ ఎత్తిపోతల పథకం వలన ప్రయోజనం లేదు" లేదా "పోలవరంనల్లమలతోనే సీమ సస్యశ్యామలం" వంటి ప్రకటనలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, చేస్తున్న సందర్భంలో ఆదివారం నంద్యాల రాయలసీమ సాగునీటి సాధన సమితి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూరాజకీయాలకతీతంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో నీటిని సద్వినియోగం చేసుకుందాం లాంటి ప్రకటనలు గత ప్రభుత్వంలో కూడా వచ్చినప్పటికీ కార్యాచరణ లేకపోయిందని గుర్తు చేస్తూ, ఈసారి అయినా రెండు వెనుకబడిన ప్రాంతాలైన రాయలసీమ, దక్షిణ తెలంగాణ అభివృద్ధికి స్పష్టమైన కార్యాచరణ జరుగుతుందని బొజ్జా ఆశాభవం వ్యక్తపరిచారు.శ్రీశైలం ప్రాజెక్టు విధి విధానాలను కఠినంగా అమలు చేయకుండా గోదావరి జలాలను ఎటు మళ్లించినా రాయలసీమకు ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. విద్యుత్ ఉత్పత్తి పేరుతో నీటిని నిరంతరం దిగువకు వదిలే విధానాన్ని తక్షణమే నిలిపివేసి, నాగార్జునసాగర్‌కు కేటాయించిన నీటితో మాత్రమే విద్యుత్ ఉత్పత్తి చేయాలనే నిబంధనను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మిగిలిన నీటిని శ్రీశైలంలో నిల్వ ఉంచి రాయలసీమ, దక్షిణ తెలంగాణ అవసరాలకు వినియోగించాలన్నారు.శ్రీశైలం ప్రాజెక్టులో పూడిక కారణంగా ఇప్పటికే సుమారు 90 టీఎంసీల నిల్వ సామర్థ్యం తగ్గిందని, భవిష్యత్‌లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారకుండా సిద్ధేశ్వరం అలుగు నిర్మాణంతో పూడిక నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.నికర జలాల హక్కులు ఉన్న తుంగభద్ర దిగువ కాలువ (ఎల్ ఎల్ సి ), కేసీ కెనాల్, తెలంగాణలోని ఆర్డీఎస్ ప్రాజెక్టు స్థిరీకరణ కోసం గుండ్రేవుల రిజర్వాయర్ డిపిఆర్‌కు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనుమతులు పొందిన విషయాన్ని గుర్తు చేస్తూ, రెండు రాష్ట్రాల ప్రయోజనాలకు కీలకమైన ఈ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.గాలేరునగరి, హంద్రీనీవా, తెలుగుగంగ ప్రాజెక్టుల ఆయకట్టుకు నీరు అందేందుకు అవసరమైన అనుబంధ పనులకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.రాయలసీమ అభివృద్ధికి మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, చెరువులు, కుంటల పునరుద్ధరణ అత్యంత కీలకమని పేర్కొంటూ, రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న ప్రత్యేక నిధులను రాయలసీమలోనే పూర్తిగా వినియోగించాలని డిమాండ్ చేశారు. ఈ నిధులను "పోలవరం – నలమల సాగర్", "పూర్వోదయ", తదితర ప్రాజెక్టులకు మళ్లించడం సరికాదని స్పష్టం చేశారు."రాయలసీమ ఎత్తిపోతల పథకం వలన ప్రయోజనం లేదు" లేదా "పోలవరంనల్లమలతోనే సీమ సస్యశ్యామలం" వంటి ప్రకటనలను పక్కనబెట్టి, ముందుగా శ్రీశైలం విధి విధానాల అమలు, గుండ్రేవుల రిజర్వాయర్, సిద్దేశ్వరం అలుగు నిర్మాణం, రాష్ట్ర విభజన చట్టం అనుమతించిన గాలేరునగరి, హంద్రీనీవా, తెలుగుగంగ ప్రాజెక్టుల ఆయకట్టుకు నీరు అందేలాగా అనుబంధ సాగునీటి పనులపై దృష్టి పెట్టాలని ప్రభుత్వానికి బొజ్జా దశరథ రామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు యర్రం శంకర్ రెడ్డి, చెరుకూరి వెంకటేశ్వర నాయుడు, మహేశ్వరరెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు పాల్గొన్నారు.

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

బ్రిటిష్ వారిని వణికించిన రేనాటి యోధుడు

హోళగుంద పల్లె వెలుగు జనవరి11





హోళగుందలో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని వడ్డెర సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వడ్డే ఓబన్న చిత్రపటానికిపూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మండల అధ్యక్షుడు వడ్డే ఎర్రిస్వామి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాట చరిత్రను పరిశీలిస్తే, అడుగడుగునా మాతృభూమి విముక్తి కోసం ప్రాణాలర్పించిన వీరుల గాథలు కనిపిస్తాయి. 1857 సిపాయిల తిరుగుబాటుకు దశాబ్దం ముందే బ్రిటిష్ సామ్రాజ్యవాద పునాదులను వణికించిన మహోజ్వల విప్లవం తెలుగుగడ్డపై ఉద్భవించింది. ఆ విప్లవానికి అసమానమైన ఊపిరి పోసి, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యానికి వెన్నెముకలా నిలిచిన సర్వసైన్యాధ్యక్షుడే వడ్డే ఓబన్న. ఆయన సాగించిన అలుపెరగని పోరాటం, చారిత్రక నేపథ్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకం.బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశపెట్టిన శాశ్వత భూమిశిస్తు విధానం రాయలసీమ ప్రాంతంలో తీవ్ర అశాంతికి దారితీసింది. అంతకుముందు విజయనగర సామ్రాజ్య కాలం నుంచి స్థానిక పాలకులుగా ఉన్న పాలెగాళ్ల వ్యవస్థను బ్రిటిష్ వారు క్రమంగా రద్దు చేశారు. నిజాం నవాబు నుంచి దత్త మండలాలుగా (సీడెడ్ జిల్లాలు) ఈ ప్రాంతం ఆంగ్లేయుల పరమైన తర్వాత, వారు ఇక్కడి సామాజిక, ఆర్థిక నిర్మితిని పూర్తిగా విచ్ఛిన్నం చేశారు. అప్పటి వరకు గౌరవప్రదమైన హోదాలో ఉన్న పాలెగాళ్లకు నామమాత్రపు భరణం ఇస్తూ, వారి భూములను, అధికారాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలోనే ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి కేవలం 11 రూపాయల భరణం నిర్ణయించడం బ్రిటిష్ వారి అహంకారానికి నిదర్శనం. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు పండకపోయినా, పన్నుల వసూళ్లలో ఆంగ్లేయులు ప్రదర్శించిన నిర్బంధం చివరకు తిరుగుబాటు అగ్నిని రాజేసింది. నిర్లక్ష్యానికి గురైన అడవి బిడ్డలను, కులవృత్తుల వారిని ఏకం చేసి, ఓబన్న ఒక అజేయమైన ప్రజా సైన్యాన్ని సిద్ధం చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డే సేవా సమితి సభ్యులు వడ్డే శినప్ప, వడ్డే కృష్ణ, వడ్డే రాజా, వడ్డే అంజిని, వడ్డే రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు









చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేర నియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్య కలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# సంత జూటూరులో ఓబన్న జయంతి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 11:

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సొంత గ్రామంలో వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంత జుటూరు గ్రామానికి చెందిన భగీరథ వడ్డెర సొసైటీ ఆధ్వర్యంలో ఓబన్న జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పదవీ విరమణ ఉపాధ్యాయుడు చెన్నయ్య, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి వడ్డే ఓబన్న చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు దండగుల శ్రీనివాసులు, సుధాకర్, ట్రెజరర్ నాగ వెంకటేశ్వర్లు, రాముడు, పల్లపు నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# నేడు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :



కర్నూలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమం సోమవారం ఉదయం 11:00 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు. ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

# నేడు బండి ఆత్మకూరులో పిజిఆర్ఎస్

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 11



బండి ఆత్మకూరు తహ సిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ పద్మావతి పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక సంబంధించి వచ్చే దరఖాస్తులను ఆయా మండల స్థాయి అధికారులు పరిష్కరిస్తారని తాసిల్దారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తామని పేర్కొన్నారు. మండల ప్రజలు గ్రామ సమస్యలు విద్యా వైద్యం తోపాటు భూ సమస్యలకు సంబంధించిన సమస్యలను అర్జీల రూపంలో సమర్పిస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అర్జీదారుడు నుండి వచ్చే ప్రతి సమస్యను ఆన్లైన్లో నమోదు చేస్తామని అన్నారు మండల స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి తాసిల్దార్ పద్మావతమ్మ విజ్ఞప్తి చేశారు.

# ములుగు జిల్లాలో వడ్డే ఓబన్న జయంతి

ములుగు జిల్లా బ్యూరో, జనవరి 11 ( పల్లె వెలుగు )



పురస్కరించుకొని సంక్షేమ భవన్, ములుగు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధ్వార్యంలో " శ్రీ వడ్డే ఓబన్న " జయంతిని ఘనంగా నిర్వహించినారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యం. సర్దార్ సింగ్ మాట్లాడుతు భారత స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న వంటి వీరులను చూడలేదని అని కోనియాడరు. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన వారు తెలంగాణ వడ్డెర సంఘం జిల్లా ప్రెసిడెంట్ గండికోట వెంకటస్వామి , ములుగు జిల్లా జెనరల్ సెక్రెటరి గొల్లన సారంగపాణి , మరియు స్టేట్ సెక్రటరీ దండుగల మల్లయ్య , అల్లేపు ఒడేమల్లు, బొంత రవికుమార్, గొల్లెన మల్లయ్య మరియు ఒడ్డెర సంఘ నాయకులు. బిసి వెల్ఫేర్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
సోమవారం 12-01-2026

## ఘణంగా వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలు





పల్లె వెలుగు దిన పత్రిక

గడివేముల వడ్డే ఓబన్న జయంతి త్సవాలు జరుపుకోవడం వారు చేసిన సేవలను గుర్తు చేసుకోవడం ఒక శుభదినం. నంద్యాల జిల్లా హెడ్ క్వార్టర్ కలెక్టరేట్ కార్యాలయంలోని పిజిఆర్ఎస్ ఆడిటోరియం భవనంలో ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో అధికారికంగా మొదటితరం స్వాతంత్ర సమరయోధుడు, రేనాటి వీరుడు, వడ్డే ఓబన్న గారి జయంతి ఉత్సవాలను ఘణంగానిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ( డిఆర్ఓ ) రాము నాయక్ ప్రభుత్వం తరుపున ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు.జిల్లా వడ్డెరుల తరుపున ఓబన్న వారసులు మరియు అఖిల భారత సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వడ్డె బాలనరసింహులు గారు ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి తరీలి వచ్చిన వడ్డెర కులబందువుల సమక్షంలో లో కార్యక్రమం ఘణంగా నిర్వహించడం జరిగింది. నంద్యాల జిల్లా అధ్యక్షులు బివిఎన్ రాజు, మల్లికార్జున, కేతానా సురేష్,శివకృష్ణ,చల్లా మధు,నంద్యాల వడ్డెర నాయకులు,వల్లెపు శంకర్, టీచర్ నాగరాజు, చల్లా వెంకటేష్ గారు మరియు ఈ కార్యక్రమంలో వడ్డెర బంధుమిత్రులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ లేకుంటే దేశం చీకట్లో మగ్గేది





కీసర: పల్లెవెలుగు జనవరి 11

కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవల ఆధ్వర్యంలో వైభవంగా 205వ వారం జ్ఞానమాల కార్యక్రమం ముఖ్య అతిధిగా హాజరైన కీసర శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ ఎండి మధార్. సామాజిక విప్లవ మహోపాధ్యాయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అని కీసర శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ వీణ మధార్ గారు పేర్కొన్నారు. దేశంలోని అణగారిన వర్గాలను జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఆయన ఎన్నో అవమానాలు ఎదుర్కొని కుల రక్కసి చీకట్లను చీల్చి భారతదేశ ప్రజలకు సమానత్వ ప్రజాస్వామ్యంను అందించిన యోధుడు భారత రాజ్యాంగం నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అని మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్ వివరించారు. ప్రజలను చైతన్యం చేస్తూ అంబెడ్కర్ గారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకుపోయే దిశగా కొనసాగిస్తున్న జ్ఞానమాల కార్యక్రమం మండల కమిటీ ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతుంది. ఆదివారం 205వారం జ్ఞానమాల సమర్పణకు ముఖ్య అతిధిగా మండల కమిటీ ఆహ్వానం మేరకు కీసర శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ వీణ మధార్ గారు విచ్చేశారు. సుమారు 580మంది విద్యా.

## వైసీపీ నుంచి జనసేన పార్టీలో చేరిక



రుద్రవరం. పల్లె వెలుగు:

మండలంలోని పెద్ద కంబలూరు మజర గోనం పల్లె గ్రామానికి చెందిన నల్లబోతుల పెద్ద పుల్లయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మల్లయ్య, బాల మల్లయ్య., శీలం నర్సింహులు తో పాటు దాదాపు 50 కుటుంబాల వారు వైసీపీ నుంచి జనసేన పార్టీలో చేరారు. ఆదివారం జనసేన నాయకులను మేళతాళాలతో పూల వర్షంతో మహిళలు సైతం స్వాగతం పలుకుతూ గ్రామంలోకి ఆహ్వానించారు. నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు .ఈ సందర్భంగా ఇరిగెల బ్రదర్స్ మాట్లాడుతూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను నమ్మి మా పై నమ్మకంతో స్వచ్ఛందంగా జనసేన పార్టీలో చేరారని పార్టీలోకి చేరిన కుటుంబాలకు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే త్వరలో జరగనున్న పంచాయతీ మున్సిపల్ జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో జనసేన పార్టీ అభ్యర్థులను బరిలో నిలిపి తాలుకా లో జనసేన పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఇరిగెల రామచంద్రారెడ్డి, ఇరిగెల ప్రతాపరెడ్డి , ఇరిగేల సుధాకర్ రెడ్డి, జున్ను ప్రసాద్ రెడ్డి, రంగస్వామి రుద్రవరం మండలం జనసేన నాగలింగమయ్య గౌడ్, తాలూకా జనసేన పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు డాలు రత్నమయ్య, కౌన్సిలర్ గురుమూర్తి , మిద్దె రామ పుల్లయ్య, బన్నీ, తదితరులు జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాం

**-తిరుమల కొండపై వైసీపీ కుట్ర యటపడింది.కర్నూల్లో అడ్వకేట్ల సంక్రాంతి వేడుకల్లో మంత్రి టీజీ భరత్**







పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు నగరంలోనే హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. నగరంలోని నరసింహారెడ్డి నగర్లోని ఓ ఫంక్షన్ హాలులో కర్నూలు అడ్వకేట్ల ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో మంత్రి టీజీ భరత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలులో న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. హైకోర్టు బెంచ్ కర్నూలులో ఏర్పాటుచేసే ప్రక్రియ జరుగుతోందన్నారు. ఏ,బీ,సీ క్యాంపుల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేసేందుకు ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు. హైకోర్టు బెంచ్ తో పాటు కలెక్టరేట్ భవనం కూడా నిర్మిస్తామన్నారు. ఇక పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలలో మద్యం బాటిళ్ల పేరుతో వైసీపీ చేసిన కుట్ర బయటపడిందన్నారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసే విధంగా వైసీపీ నాయకులు వ్యవహరించడం సరైంది కాదన్నారు. టెక్నాలజీని ఉపయోగించి ఈ విషయంలో ప్రభుత్వం వాస్తవాలు బయటకు తీసి, బాధ్యులను అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి ధోరణి వైసీపీ నేతలు ఇకనైనా మనుకోవాలని ఆయన హితవు పలికారు. ప్రజలకు దగ్గరవ్వాలన్న ఆలోచన వైసీపీకి లేదన్నారు. తిరుమలలో ఎలాంటి తప్పులు జరిగినా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ యలమంచి బాలాజీ, బొందిలి కార్పొరేషన్ ఛైర్మన్ విక్రమ్ సింగ్, టిడిపి లీగల్ సెల్ కర్నూలు జిల్లా ప్రెసిడెంట్ కె.ఇ జగదీష్, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజేంద్రప్రసాద్, కర్నూలు బార్ అసోసియేన్ ప్రెసిడెంట్ హరినాథ్ చౌదరి, సెక్రెటరీ వెంకటేశ్వర్లు, ఎడ్యుకేషన్, వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ రాఘవేంద్ర, బీజేపీ నాయకులు లోకేశ్వరయ్య, పీపీలు శ్రీనివాస్ భట్, శ్రీహరి, శ్రీనివాసులు, రంగరవి, లక్ష్మి, రాజేశ్వర రెడ్డి, టిడిపి లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గణేష్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులంతా ఐకమత్యంగా ముందుకు సాగాలి

**తాండవాసులకు రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధి కల్పించాలి తల్లిదండ్రులు తమ పిల్లలను పని బాట వదిలేసి బడిబాటకు పంపాలి**

నంద్యాల జనవరి 11 (పల్లె వెలుగు ):



నంద్యాల జిల్లా లో నూతనంగా ఏర్పడినటువంటి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా ప్రమాణ స్వీకారం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది నంద్యాల జిల్లా అధ్యక్షుడిగా. డి తిరుమల నాయక్ ప్రధాన కార్యదర్శిగా విక్రమ్ సింహ నాయక్ ట్రెజరీగా. టీచర్ కేశవ నాయక్ . రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలు నాయక్. కార్యదర్శి నారాయణ నాయక్. తావు నాయక్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది హతి నాయక్. బిలావత్ శంకర్ నాయక్. నారాయణ నాయక్ డాక్టర్ వెంకటస్వామి డాక్టర్ కాంతారావు నాయక్ బి పుల్లన్న నాయక్. జీ కృష్ణ నాయక్. స్వామి నాయక్ గిలు నాయక్. తిరుపాల్ నాయక్ ాాజు. రాం బాలాజీ నాయక్. రాజు నాయక్ రవి నాయక్. విజయ్ నాయక్ చంద్ర నాయక్. బాలు నాయక్ శంకరా నాయక్ జానా నాయక్ తదితరులు మాట్లాడుతూ....తండాలో ఉన్న యువతకు ఉన్నంత చదువులు చదివించడానికి సంఘ నాయకులు కృషి చేయాలని యువకులు వ్యసనాలకు పోకుండా కాపాడాల్సిన బాధ్యత వివిధ సంఘ నాయకుల పై ఎంతైనా ఉందని వారిని చదువు మార్గంలోనే నడిపించాలని అప్పుడే జాతి ముందుకు వస్తుందని ఒకరి నుండి ఒకరు సహాయ సహకారాలు పొందుతూ ముందుకు సాగాలని ఒకరికి సమస్య వస్తే అందరూ ఒకటై న్యాయబద్ధమైన సమస్యల కోసం పోరాడాలని వారన్నారు తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఏం చేస్తున్నారు ఎలా చదువుతున్నారు వారి ప్రవర్తనలు కూడా ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని వారినిఅభివృద్ధి బాటలో నడిపించవలసిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఎంతైనా ఉందని పెద్దల పట్ల ప్రేమ గౌరవం ఉండాలని వారన్నారు రాజకీయాలు చేయవలసిన సమయం వచ్చినప్పుడు తాత్కాలికంగా మాత్రమే రాజకీయాలు చేయాలని ఆ తర్వాత అందరూ కలిసిమెలిసి ఉండాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం కూడా చదువుకునే ఉద్యోగాలు రాని వారికి వారి యొక్క నైపుణ్యాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం వివిధ బ్యాంకుల ద్వారా స్వయం ఉపాధి కల్పించి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఎంతైనా ఉందన్నారుఏ ప్రభుత్వాలు వచ్చిన గిరిజనులను భయభ్రాంతులను గురి చేయడమే సరైన పద్ధతి కాదని 1956 కేంద్ర ప్రభుత్వం కొన్ని అడవి జాతులు చదివినటువంటి వారిని ఎస్టీ జాబితాలో చేర్చారని. వారి యొక్క స్థితిగతులు గమనించి వారు ఇంకా పట్టణానికి దూరంగానే జీవం సాగిస్తున్నారు సమాజానికి దగ్గర కావాలని ఆలోచనతో గత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు రిజర్వేషన్ కల్పిస్తూ వారికి కొంత రిజర్వేషన్ కేటాయించిందని ఇప్పుడిప్పుడే సమాజానికి దగ్గరవుతున్న గిరిజనులకు ఏ ప్రభుత్వ వచ్చిన వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామన్న ఆలోచన రావడం వారిని భయభ్రాంతులను గురి చేస్తున్నారని. అప్పట్లోనే వివిధ రాష్ట్రాలలో వారి యొక్క స్థితిగతులను బట్టి రిజర్వేషన్ కేటాయించారని ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో గిరిజనులను పరిస్థితులను గమనించి వారి కి ఎస్టీలుగా గుర్తించారని ఉన్నారువాల్మీకులు ఇప్పటికే రాష్ట్రంలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీలు మంత్రులు జడ్పిటిసిలు అనేకమంది అనేక హోదాలో ఉన్నారని కానీ గిరిజనులు వాల్మీకి సోదరులతో పోల్చుకుంటే వన్ పర్సెంట్ కూడా వివిధ పదవుల్లో లేరనిరాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు







**నల్లమల అభయారణ్యంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ అమ్మవారికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు ప్రత్యేక పూజలు.**

నంద్యాల బ్యూరో. జనవరి 11 . (పల్లె వెలుగు ):

శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లకు, నల్లమల అభయారణ్యంలోని శ్రీ ఇష్టకామేశ్వరీదేవీ అమ్మవారికి ఆదివారం బహుళ అష్టమిని పురస్కరించుకొని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు విశేష పూజలు చేసి స్వామి, అమ్మవార్లను దర్శనం చేసుకున్నారు. దట్టమైన నల్లమల అభయారణ్యంలో అటవీశాఖ అధికారుల అనుమతితో అటవీశాఖ ఏర్పాటు చేసిన కమాండర్ జీపులో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు, కుటుంబ సభ్యులు అడవిలో రోడ్డు మార్గం సక్రమంగా లేకపోయిన అతి కష్టంపై శ్రీ ఇష్టకామేశ్వరీ దేవీ అమ్మవారికి ఆదివారం బహుళ అష్టమిని పురస్కరించుకొని విశేష పూజలు చేశారు. అనంతరం సాయంత్రం శ్రీశైలం చేరుకొని శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి దర్శనంకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు, కుటుంబ సభ్యులు చేరుకోగానే శ్రీశైల దేవస్థానం ఈ ఓ శ్రీనివాసరావు, ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులకు స్వాగతం పలికారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు ధ్వజ స్థంభంకు, శనగల బసవన్నకు, రత్నగర్భ గణపతి దేవుళ్ళతో పాటు శ్రీ మల్లికార్జున స్వామి వార్ల దర్శనం, అర్చకులచే ఆశీర్వచన, అనంతరం శ్రీ భ్రమరాంబ అమ్మవారికి ఎంపీ డాక్టర్



బైరెడ్డి శబరి దంపతులు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. వేద పండితులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులకు వేద ఆశీర్వచనంతో సన్మానం చేసి తీర్థ ప్రసాదం అందజేసి, స్వామి, అమ్మవార్ల పటం బహుకరించారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499



# వెంకటాపూర్ మండలంలో మద్యం మాఫియా

రెచ్చిపోతున్న సిండికేట్ వ్యాపారులు  మాది సపరేట్. మేము అమ్మిందే రేట్ అధికారులు మా వల్లే తనిఖీలు మామూలే. బెల్ట్ షాపులకు తరులుతున్న మద్యం. వైన్స్ షాపులో అందుబాటులో ఉండని బ్రాండ్లు. పట్టించుకోని అధికారులు.

ములుగు జిల్లా ప్రతినిధి, జనవరి 11, (పల్లె వెలుగు):



వెంకటాపూర్ మండలంలో రెండు బ్రాండ్ షాపులు ఉండేవి వెంకటాపూర్ మండల కేంద్రంలో ఒకటి రెండవది లక్ష్మీదేవి పేటలో ఉండేది కానీ కొత్త టెండర్లు వచ్చిన తర్వాత రెండు షాపులు వెంకటాపూర్ మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయడం జరిగింది మద్యం దుకాణాలు దక్కించుకున్న వ్యాపారులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా మారి సిండికేట్ గా మారిన మద్యం వ్యాపారులు తాము అమ్మిందే రేటు తమ రూటే సపరేటు అనే విధంగా వ్యవహరిస్తున్నారు బెల్ట్ షాపులకు యదేచ్ఛగా మద్యం తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు ఒక్కో క్వాటర్ బాటిల్ పై రూ 20 నుంచి రూ 40 అధిక ధరలకు బెల్ట్ షాపులకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు  మద్యం దుకాణాల్లో మద్యం ప్రియులు అడిగిన బ్రాండ్లు అందుబాటులో లేకుండా చేసి బెల్ట్ షాపుల్లో కొనుగోలు చేసేలా చేస్తున్నారని పలువురు వాపోతున్నారు బెల్టు షాపులకు తరులుతున్న మద్యం...మద్యం దుకాణాలు దక్కించుకున్న వ్యాపారులు షాపులో మద్యం అందుబాటులో లేకుండా చేసి ఆటోలో మండల వ్యాప్తంగా బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు ఉదయమే ఏర్పాటు చేసుకున్న ఆటోలో మద్యం బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు వైన్స్ షాపులు సమయపాలన పాటించడం లేదని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు ఉదయం 7 గంటలకే మద్యం దుకాణం తెరిచి బెల్ట్ షాపులకు ఆటోల ద్వారా చేరుస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి మద్యం సిండికేట్ ఆగడాలని అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారు...వెంకటాపూర్ మండలంలో మద్యం దుకాణాలు దక్కించుకున్న వ్యాపారులు సిండికేట్ గా మారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు అధిక రేట్లకు అమ్మకాలు చేయడంతో పాటు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారు మద్యం దుకాణాలకు సమయపాలన పాటించకుండా వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని  ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ కోరారు.

# సాయుధ పోరాట వీరుడు వడ్డే ఓబన్న ఓబన్న

## పోరాటం స్ఫూర్తిదాయకంజిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో





ప్రజల సమస్యలు తీర్చడానికి  సాయుధ పోరాట యోధుడు వడ్డే ఓబన్న చేసిన కృషి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి  ఓబన్న  జన్మదినం సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి మాట్లాడుతూ... బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనలో ఉన్న సమయంలో, రేనాటి పాలెగాళ్లకు, కంపెనీకి మధ్య 'కమర్జు భత్యాల' విషయంలో మొదలైన ఘర్షణలు పోరాటాలుగా మారాయన్నారు. ఆ పోరాటాల్లో ముఖ్యమైనది నొస్సం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాటం అని, ఈ వీరోచిత పోరాటంలో సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న  అత్యంత కీలక పాత్ర పోషించారన్నారు.  ఓబన్న  పోరాటం స్ఫూర్తిదాయకమని కలెక్టర్ తెలిపారు.ఓబన్న భయం అనేది ఎరగకుండా వడ్డెర్లు, బోయలు, చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని సమర్థవంతంగా నడిపించారన్నారు. దట్టమైన నల్లమల అడవుల్లో బ్రిటిష్ సైన్యాన్ని ముప్పుతిప్పలు పెట్టి, వారిని చెల్లాచెదురు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. తన నాయకుడైన నరసింహారెడ్డిని, ఆయన కుటుంబాన్ని రక్షించడంలో ఓబన్న ఎప్పుడూ ముందుండేవారన్నారు.. ఈరోజు ఆయన జీవిత చరిత్రని తలుచుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు... స్వాతంత్ర్య సమరయోధులు మనకు నేర్పింది ఒక్కటే – నిస్వార్థంగా, ఐకమత్యంతో పని చేయాలని నేర్పించారన్నారు.. వడ్డెర కమ్యూనిటీ యువత చదువుల్లో మరియు ఉద్యోగాల్లో రాణించి, సమాజ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 11 న ప్రత్యేకంగా వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా జరుపుకోవాలని నిర్ణయించిందని, ఈ సందర్భంగా ఆయనను గుర్తు చేసుకోవడం అవసరమని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.కొండారెడ్డి బురుజు నుంచి అలంపూర్ వరకు ఉన్న టన్నెల్ (సురంగం) అభివృద్ధి చేయాలని కోరారని, దీనిని తప్పకుండా పరిశీలిస్తాం అన్నారు.వడ్డె ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి కొన్ని ప్రదేశాలను సిఫార్సు చేశారని, విగ్రహం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన మాట్లాడుతూ... స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం గత సంవత్సరం ప్రత్యేక జీవో ద్వారా తెలపటం జరిగిందని తెలిపారు.స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జీవిత చరిత్ర లోని ముఖ్యంశాలను వివరించారు....వడ్డే ఓబన్న 11 జనవరి 1807 సంవత్సరంలో  నంద్యాల దగ్గర నొస్సం గ్రామంలో జన్మించారు. తొలి నుండి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేసే వారని , 1845 సంవత్సరంలో 9,000 మందితో రైతుల హక్కులను కాపాడే ఉద్దేశంతో  బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడం, ప్రజల హక్కులను కాపాడడం ధ్యేయంగా పనిచేశారు. 1857 లో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమానికి వీరి ఉద్యమం నాంది పలికింది. 1846 అక్టోబర్ 6న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ని పట్టుకోడానికి బ్రిటిష్ వారు వెళుతున్న సమయంలోనే పేరు సోమల గ్రామం సమీపంలో బ్రిటిష్ వారు ఓబన్న ను కాల్చి చంపారు అని వివరించారు. వడ్డేర రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీకాంతం మాట్లాడుతూ...మా 20 సంవత్సరాల పోరాట ఫలితంగా ఈరోజు ఈ కార్యక్రమం జరుపుకోవటం సాధ్యమైందని తెలుపుతూ ఈ రోజు అనంతపురంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అధికారిక కార్యక్రమం జరుగుతున్నదని తెలిపారు. 22వేల జనాభా కలిగిన కర్నూలు పట్టణంలో వడ్డే ఓబన్న విగ్రహాన్ని ప్రతిష్టించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. వడ్డెర రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చంద్రిక మాట్లాడుతూ...45 సంవత్సరాలు దాటిన వడ్డెర మహిళలకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సంస్కృత భాష ఉపాధ్యాయులు సర్వేశ్వరరావు , జైపాల్ బాబు లు మాట్లాడుతూ వడ్డెరలు నిర్మించిన కొండారెడ్డి బురుజు కర్నూల్ కు తలమానికంగా ఉన్నదని , ఇక్కడ నుండి అలంపూర్ కు ఉన్న సొరంగ మార్గాన్ని వెలుగులోకి తీసుకొచ్చి పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. కర్నూలులో ఓబన్న విగ్రహాన్ని ప్రతిష్టించాలని కోరారు.ఈ సమావేశానికి జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన ,బి.సి.కార్పొరేషన్ ఈడి జాకీర్ , వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల లక్ష్మి కాంతం , జిల్లా అధ్యక్షుడు బండ్ల రవి , వడ్డెర మహిళల రాష్ట్ర అధ్యక్షురాలు చంద్రిక, నాయకులు తిరుపాల్ బాబు , సర్వేశ్వరరావు , జయపాల్ బాబు , సత్యనారాయణ , చంద్ర , వెంకటస్వామి , జానకి రామ్, సోమన్న , శివుడు , బి.సి. సంఘ నాయకులు నక్కమిట్టల శ్రీనివాసులు , వలసల రామకృష్ణ , కుర్మి సంఘం చైర్మన్ మునెప్ప ,ఉప్పర సంఘం డైరెక్టర్ చంద్ర , వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ లు వలసల రామకృష్ణ , మురళి , చల్లా వారి వీధి వడ్డెర సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఓర్వకల్లుకు రూ. 50వేల కోట్ల పెట్టుబడులు తెచ్చేందుకు కృషి

మంత్రి టీజీ భరత్ ..సెయింట్ జోసెఫ్ కాలేజీలో వి.పి.ఎల్ క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమం..హాజరైన మంత్రి టీజీ భరత్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో





కర్నూలు జిల్లా ఓర్వకల్లుకు రూ.50 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. నగరంలోని సుంకేసుల రోడ్డులో ఉన్న సెయింట్ జోసెఫ్ డిగ్రీ కాలేజీలో వాసవి ప్రీమియర్ లీగ్-9 క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వాసవి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కర్నూలులో మాత్రమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా పోటీలు నిర్వహించేలా కృషి చేయాలని ఆయన నిర్వాహకులకు సూచించారు. ఇక కర్నూలు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కర్నూలులో అందుబాటులో లేరని ఎవరైనా తన గురించి అడిగితే.. మంత్రిగా ఇతర రాష్ట్రాలు, దేశాలు తిరిగి పనిచేయాల్సిన అవసరాన్ని అర్థమయ్యేలా చెప్పాలన్నారు. తాను ఎక్కడ ఉన్నా కర్నూలు ప్రజలకు సేవ చేసేందుకు నిత్యం ఆలోచిస్తుంటానన్నారు. ఓర్వకల్లుకు భారీగా పరిశ్రమలు తీసుకొస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సుధీర్, శ్రీకాంత్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మూడ్రోజులు జాగ్రత్త, చలి మరింత తీవ్రం

పల్లె వెలుగు



తెలంగాణపై చలి పంజా రోజు రోజుకు తీవ్రమవుతుంది. ఈదర గాలులతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే బెంబేలెత్తి పోతున్నారు.రాత్రి నుంచి ఉదయం వరకు చలి వణికిస్తుంటే, ఉదయం 8 గంటల నుంచి 11 గంటల మధ్య, సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల మధ్య శీతల గాలులు పంజా విసురుతున్నాయి. శనివారం సాయంత్రం నుంచి ఆదివారం ఉదయం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణవైపు తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి దిగువస్థాయి గాలులు వీస్తుండటంతో రానున్న 3 రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, 11 నుంచి 15 మధ్య ఉష్ణోగ్రతలు ఉంటాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.మరో వైపు బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం వల్ల తెలంగాణ రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. గత కొన్నిరోజులుగా రాత్రివేళల్లో చలి తీవ్రత అంతకంతకూ పెరుగుతోంది. మధ్యాహ్న సమయంలోనూ ప్రజలు బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. ముఖ్యంగా శనివారం పట్టపగలే చలి గజగజ వణికించింది. ఈ చలికి తోడు పొద్దున పూట మంచు దట్టంగా అలుముకుంటోంది. 9, 10 గంటలు దాటుతున్నా మంచు తెర వీడటం లేదు. రోజంతా చలి తీవ్రత ఉంటుండటంతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.భారత వాతావరణ శాఖ (×వీణ) ప్రకారం, ఆదివారం ఆదిలాబాద్‌లో అత్యల్ప ఉష్ణోగ్రత 7.7 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. సంగారెడ్డి జిల్లాలోని కోహిర్‌లో కనిష్ట ఉష్ణోగ్రత 7.9 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. హైదరాబాద్ సమీపంలోని పటాన్‌చెరులో ఉష్ణోగ్రత 9.2 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది, హైదరాబాద్ శివార్లలోని రాజంద్ర నగర్ మరియు హయత్ నగర్‌లలో వరుసగా 10.5 మరియు 12.5 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్, మెదక్ మరియు పటాన్‌చెరులలో కనిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే గణనీయంగా తక్కువగా ఉంది. ఈ ప్రదేశాలలో కనిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే 3.1 నుండి 5 డిగ్రీల సెల్సియస్ తక్కువగా నమోదైంది. హన్మకొండ, హైదరాబాద్, నల్గొండ, నిజామాబాద్, రామగుండం, రాజేంద్ర నగర్‌లలో సాధారణం కంటే 1.6 నుంచి 3 డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మొత్తం 12 జిల్లాల్లో 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి, ఎనిమిది జిల్లాల్లో 10.1 మరియు 11 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి మరియు మిగిలిన జిల్లాల్లో 11.1 మరియు 14 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ం

# గర్జించిన వడ్డెర వీరులు

## మాచర్లలో ఓబన్న జయంతి వేడుకల కోలాహలం



మాచర్ల: జనవరి 11 పల్లె వెలుగు

వడ్డెర కుల ఆత్మగౌరవానికి చిరునామాగా నిలిచిన పోరాట యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు మాచర్ల పట్టణంలో పండుగ వాతావరణంలో జరిగాయి. ప్రముఖ న్యాయవాది, వకీల్ సాబ్ బత్తుల బాబురావు నేతృత్వంలో నిర్వహించిన ఈ వేడుకలు కుల బాంధవుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.హోరెత్తిన ర్యాలీ.. మిన్నంటిన నినాదాలుఆదివారం 13వ వార్డు లోని ప్రముఖ న్యాయవాది వకీల్ సాబ్ బత్తుల బాబురావు నివాసం వద్ద సందడి మొదలైంది. అక్కడి నుంచి వెంకటేశ్వర థియేటర్ సెంటర్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీ పట్టణ పురవీధుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వడ్డే ఓబన్న అమర్ రహే అంటూ యువత చేసిన నినాదాలు మిన్నంటాయి. అనంతరం సెంటర్ లోని ఓబన్న విగ్రహానికి వకీల్ సాబ్ బత్తుల బాబురావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఐక్యతతోనే ప్రగతి: వకీల్ సాబ్ బత్తుల బాబురావుఈ సందర్భంగా జరిగిన సభలో వకీల్ సాబ్ బత్తుల బాబురావు ప్రసంగం ఆలోచింపజేసేలా సాగింది. ఆయన మాట్లాడుతూ, "వడ్డెరల ఆత్మగౌరవాన్ని కాపాడిన మహనీయుడు ఓబన్న. ఆయన వారసులుగా మనమంతా సంఘటితం కావాలి" అని పిలుపునిచ్చారు.ప్రధానంగా ఆయన మూడు అంశాలపై గళమెత్తారు:సామాజిక ఐక్యత: మనమంతా ఒకే తాటిపై ఉన్నప్పుడే మన హక్కులను సాధించుకోగలమని, అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.అక్షరాయుధం: ఆర్థిక వెనుకబాటుతనం పోవాలంటే పిల్లలను చదివించాలని, విద్యతోనే సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని సూచించారు.రాజకీయ బలం: వడ్డెర కులస్తులు సామాజికంగా, ఆర్థికంగా బలపడాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను దిగ్విజయం చేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎం ఈఓ వేముల నాగయ్య, పల్నాడు జిల్లా టిడిపి లీగల్ సెల్ సెక్రెటరీ ఉప్పు లక్ష్మీనారాయణ,మంజుల అంకయ్య,ఓర్సు క్రాంతి కుమార్, చల్లా రాజారత్నం, గుంజా కృష్ణ, ఉప్పుతోళ్ల భవానీ ప్రసాద్, బత్తుల భవాని ప్రసాద్, బత్తుల శివ,కొమెర శ్రీను, రమణయ్య, తదితరులు వడ్డెర కుల నాయకులు, వడ్డెర కుల సోదరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
సోమవారం 12-01-2026

# రేనాటి వీరుడి జన్మదిన వేడుకలు




**జనవరి 11 .(పల్లె వెలుగు ):**
స్వతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న జన్మదిన వేడుకలు హోళగుంద పల్లె వెలుగు జనవరి11వడ్డెర సేవా సమితి ఆధ్వర్యంలో మండలం పరిధిలోని వందవాగిలి గ్రామంలో వడ్డే వీధిలో స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వడ్డెర సేవా సమితి మండల ఉపాధ్యక్షుడు మారెన్న మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తెలుగునాట తొలిసారి సవాల్ చేసిన సైరా... ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి మిత్రుడు, జీవితంలోను, పోరాటంలోను, మరణంలోను స్నేహితుడి వెంట నిలిచిన వీరుడు వడ్డే ఓబన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సేవా సమితి సభ్యులు హనుమంతు, తిమ్మయ్య, ఉల్లేష్, మహాలింగ, వెంకటేష్, తాయప్ప, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న "జయంతిని ఘనంగా నిర్వహణ




**ములుగు జిల్లా బ్యూరో, జనవరి 11 (పల్లె వెలుగు )**
ములుగు జిల్లాలో వడ్డే ఓబన్న జయంతి పురస్కరించుకొని సంక్షేమ భవన్, ములుగు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధ్వార్యంలో " శ్రీ వడ్డే ఓబన్న " జయంతిని ఘనంగా నిర్వహించినారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యం. సర్దార్ సింగ్ మాట్లాడుతు భారత స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న వంటి వీరులను చూడలేదని అని కోనియాడరు. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన వారు తెలంగాణ వడ్డెర సంఘం జిల్లా ప్రెసిడెంట్ గండికోట వెంకటస్వామి , ములుగు జిల్లా జెనరల్ సెక్రెటరి గొల్లన సారంగపాణి , మరియు స్టేట్ సెక్రటరీ దండుగల మల్లయ్య , అల్లేపు ఒడేమల్లు, బొంత రవికుమార్, గొల్లెన మల్లయ్య మరియు ఒడ్డెర సంఘ నాయకులు. బిసి వెల్ఫేర్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా జననేత జంగన్న జన్మదిన వేడుకలు

**వెల్దండ జనవరి 11 పల్లె వెలుగు దినపత్రిక:**



వెల్దండ మండల కేంద్రంలోని జేఎమ్ ఫామ్ హౌస్ లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు, జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు బొల్లంపల్లి సర్పంచ్ ప్రసాద్ గౌడ్, ఉప సర్పంచ్ రామకృష్ణ, వాసవి క్లబ్ అధ్యక్షులు ఆలంపల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రసాద్ మాట్లాడుతూ.. జంగయ్య యాదవ్ చిన్ననాటి నుండి చాలా కష్టపడి, ఉన్నత స్థాయికి రావడం జరిగిందన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అందోజు శిరీష శ్రీనివాస్ చారి, అల్లే నరేష్, మాజీ సర్పంచ్ లాలునాయక్, పిసిసి గ్రామ అధ్యక్షులు ఉప్పు వెంకట్ రావు,గోపాల్ రెడ్డి, కట్ట రాములు, యువ నాయకులు సత్తూరి శేఖర్, మకురాల వెంకటేష్, శ్రీకాంత్, కొమ్ము రవి, శేఖర్, వంశీ యాదవ్, పకాడి పరమేష్ , బుజ్యా నాయక్, జర్నలిస్ట్ పకాడీ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపూర్ లో పిపిఎల్ -3 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**వెల్దండ జనవరి 11 పల్లె వెలుగు దినపత్రిక:-**



దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో బిపిఎల్ 3 క్రికెట్ టోర్నమెంట్ జ్వరం ఉప సర్పంచ్ చెన్నూరు ప్రసాద్ చారి టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. స్నేహపూర్వకంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రీడాకారులు క్రీడల్లో పాల్గొని, శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా ఎదగాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చక్రవర్తి గౌడ్, వార్డు సభ్యులు నిరంజన్, తిరుపతి, మమత అనిల్ , యువజన సంఘం నాయకులు దుగ్గపురం యాదయ్య, పోలే రాజేష్, నరసింహ, ఆర్గనైజర్స్ ప్రసాద్, వినయ్, షకీల్ ,కుమార్, అరుణ్, లోకేష్, మహేష్ గౌతమ్, శ్రీశైలం శివకుమార్, కిరణ్, ప్రకాష్, పవన్, క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా సమర యోధులు వడ్డే ఓబన్న జయంతి

**నంద్యాల బ్యూరో. జనవరి 11 .(పల్లె వెలుగు ):**
ఘనంగా తొలి తరం స్వాతంత్రసమరయోధులు వడ్డే ఓబన్న 219 వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్న కుల సోదరులు సోదరీమణులు హాజరై ఘనంగా జరుపుకోవడం జరిగింది .నంద్యాల కలెక్టర్ కార్యాలయం వద్ద జరుపుకోవడం సంతోషంగా ఉందని వడ్డెర కులస్తులు అన్నారు .ఈ సందర్భంగా ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్ విలేకరులతో మాట్లాడుతూ వడ్డే ఓవన్న నొసుం గ్రామంలో వడ్డే సుబ్బమ్మ సుబ్బన్న దంపతులకు జనవరి 11-1807 న జన్మించారని అన్నారు.ఓబన్న తండ్రి జమీందారు వద్ద తలారిగా అంతెంత నమ్మకస్తుడిగా ఉండేవారని అన్నారు.ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ఓబన్న బాలమిత్రుడిగా ప్రాణ స్నేహితుడిగా తలారిగా సైన్యాధిపతిగా గొప్ప గొరిల్లా వీరుడుగా ఉండేవాడని రేనాటి ప్రాంతంలో కరువు కటకటాలు విలయ తాండవం చేస్తున్న సమయంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ కొత్తగా ప్రవేశపెట్టిన రైతారి పద్ధతి ద్వారా పండిన పంట కంటే అధిక వసూలు పన్నులు చేస్తూ పన్నులు కట్టలేదని ప్రజల రైతుల ధర ప్రాణాలు హరించే ఇటువంటి దారుణ




సమయంలో ఓబన్న నరసింహారెడ్డి కుడి భుజముల ఉంటూ చిన్న కారు మధ్యతరగతి రైతులతో 10 వేల నుంచి సైన్యాన్ని పోగుచేసి సైన్యాధిపతిగా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసినారు అని అన్నారు.కోవెలకుంట్ల తాసిల్దారు రైతులపై అధిక పన్నులు కట్టండి తలారుల ఇన్నం రద్దు మరియు నరసింహారెడ్డి చట్ట పరంగా రావాల్సిన తనార్జీ ఇవ్వకుండా ఘోరంగా అవమానించడం వల్ల కోపద్రకుడైన నరసింహారెడ్డి చట్ట పరంగా రావలసిన తనార్జీ ఇవ్వకుండా ఘోరంగా అవమానించడం వల్ల నరసింహారెడ్డి వడ్డే ఓబన్న ని కుడి భుజముగా మరియు 5 00 మంది రైతులతో కోయిలకుంట్లలోని కంచరిని కళ్లగొట్టి రైతులకు పంచారని అన్నారు 1846 జూలై 23 న గిద్దలూరు వద్ద నాయకత్వంలోని మిలిటరీతో నరసింహారెడ్డి ఓబనాల సైన్యం తలపడి వారిని తరిమి కొట్టి విజయం సాధించారని అన్నారు . వడ్డే నాగ సుబ్బరాయుడు వడ్డే జమ్ములు వడ్డే మదిలేటి వడ్డే శీను వడ్డె వెంకటేశ్వర్లు ఒకటే నరసింహ వడ్డే ఈశ్వర్ వడ్డే రాము వడ్డే మహేష్ వడ్డే వీర వడ్డే బాలకృష్ణ వడ్డే రాజు వడ్డే సురేష్ పాల్గొన్నారు.

# నంద్యాల కలెక్టరేట్ కార్యాలయంలో జరిగే వడ్డేర ఓబన్న జయంతి వేడుకలకు తరలి వెళ్తున్న కొలిమిగుండ్ల మండలం వడ్డెరలు

**నంద్యాల బ్యూరో జనవరి 11 (పల్లె వెలుగు ):**
మొదటి స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న. ఈరోజు వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వడ్డే ఓబన్న జయంతిని నిర్వహించడం వడ్డెర జాతి అందరికీ ఆనందదాయకం. స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అయింది. స్వాతంత్ర సమరకోసం పోరాటం చేసిన వడ్డెర ఓబన్న జయంతిని ప్రభుత్వం ఇప్పుడు గుర్తించింది. వడ్డెర జాతి తెలుగు రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క వడ్డెర బిడ్డ వడ్డెర ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించడానికి తోడ్పాటు చేసినటువంటి ప్రభుత్వానికి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియ పరచుకుంటున్నారు. ఈరోజు అంకిరెడ్డి పల్లె గ్రామం లో స్థానిక కొలిమిగుండ్ల మండల సీఐని రమేష్ బాబు, నంద్యాల రామేశ్వర్ రెడ్డి వడ్డెర ఓబన్న జయంతికి ఆహ్వాన ముఖ్యఅతిథిగా హాజరై వడ్డెర ఓబన్న చిత్రపటానికి పూలమాల వేశారు. అంతేకాక రెండు తెలుగు రాష్ట్రాలలో ఇవాళ వడ్డెర ఓబన్న జయంతిని ఘనంగా జరుపుకుంటున్నారంటే దానికి మొదటగా ప్రాధాన్యమించినటువంటి ఉమ్మడి కర్నూలు జిల్లా కొలిమిగుండ్ల మండలం వడ్డెరలు. మొట్టమొదటిసారిగా వడ్డే ఓబన్న జయంతిని జనవరి 11వ తారీఖున కొలిమిగుండ్ల మండలంలో స్థానిక శివాలయం ఆలయంలో వడ్డెర ఓబన్న జయంతిని ఇక్కడ ఉన్నటువంటి వడ్డెర సంఘం నాయకులు మొట్టమొదటిసారిగా వడ్డెర ఓబన్న జయంతిని చేశారు. తరువాత ఇప్పుడు వడ్డెర ఓబన్న జయంతిని రాష్ట్రంలోని వడ్డెర జాతి మొత్తంజరుపుకుంటున్నారు. అంతేకాక వడ్డెర ఓబన్న గురించి గురించి తెలియని వారు అంటూ ఎవరూ లేరు, కాబట్టి వడ్డెర ఓబన్న స్వాతంత్రం కోసం పోరాడి తమ ప్రాణాలను అర్పించాడు. మా వడ్డెర జాతిలో స్వతంత్ర సమరం కోసం పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన త్యాగ వీరుడు రేనాటి వీరుడు ముద్దుబిడ్డ వడ్డెర ఓబన్న ఉన్నందుకు మాకు చాలా గర్వకారణంగా ఉంది అంటూ మండల వడ్డెర సంఘం నాయకులు తెలిపారు. ఈరోజు కొలిమిగుండ్ల స్థానిక బస్టాండ్ ఆవరణలో వడ్డెర ఓబన్న ను స్ఫూర్తిగా తీసుకొని మనం కూడా మన యొక్క వడ్డెర జాతి అభివృద్ధికి



కృషి చేయాలి అంటూ కొలిమిగుండ్ల మండల వడ్డెర సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల వడ్డెరలు, చింతరాయపల్లె, బంధార్ల పల్లె, అంకిరెడ్డి పల్లె లకు చెందిన వడ్డెర నాయకులు, వడ్డెరలు పాల్గొనడం జరిగినది.

# గూడూరులో ఘనంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక

**గూడూరు పల్లెవెలుగు జనవరి 11**






మండల అధ్యక్షుడిగా దౌలత్ ఖాన్ ఏకగ్రీవం గూడూరు మండల ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన మండల అధ్యక్షుడిగా దౌలత్ ఖాన్ ను కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం గూడూరు పట్టణంలోని ఏపీడబ్ల్యూజేఎఫ్ మండల నూతన కార్యవర్గ ఎన్నికల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర మరియు జిల్లా నాయకులు ఎపిడబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. గోరంట్లప్ప జిల్లా సీనియర్ నాయకులు టి. జి ప్రసాద్, చంద్రమోహన్, శివకుమార్ ,హుస్సేన్‌హాజరయ్యారు. వారి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులుగా వార్త విలేఖరి దవలత్ ఖాన్ ను ఉపాధ్యక్షుడిగా ప్రజాశక్తి విలేఖరి ప్రభాకర్ నాయుడును. గౌరవ అధ్యక్షులుగా. సూర్య విలేకరి శరత్ బాబును. ఎన్నుకున్నారు. కార్యదర్శులుగా పల్లె వాణి బ్యూరో ఇన్చార్జ్ కిరణ్ కుమార్ ను మరియు.నలివేణి ఎక్స్ప్రెస్ స్టాఫ్ రిపోర్టర్ మహబూబ్ బాషా, రిపోర్టర్ అబ్దుల్లా.వర్షం రిపోర్టర్ ఎర్రన్న. నలివేణి ఎక్స్ప్రెస్ మండల రిపోర్టర్ ఇస్మాయిల్ .ఇసాక్ మినల్లా. రాజశేఖర్. తదితరులను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర జిల్లా నాయకులు మాట్లాడుతూ విలేకర్ల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ తరపున పోరాటాలు జరపాలని తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించుకునేందుకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. మండలంలో నెలకొని ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేసి ప్రతి విలేకరిగూడూరులో ఘనంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక మండల అధ్యక్షుడిగా దౌలత్ ఖాన్ ఏకగ్రీవం.ఉపాధ్యక్షుడిగా కే. ప్రభాకర్ నాయుడు, గౌరవ అధ్యక్షుడిగా శరత్ బాబు. గూడూరు మండల ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన మండల అధ్యక్షుడిగా దౌలత్ ఖాన్ ను కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం గూడూరు పట్టణంలోని ఏపీడబ్ల్యూజేఎఫ్ మండల నూతన కార్యవర్గ ఎన్నికల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర మరియు జిల్లా నాయకులు ఎపిడబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. గోరంట్లప్ప జిల్లా సీనియర్ నాయకులు టి. జి ప్రసాద్, చంద్రమోహన్, శివకుమార్ ,హుస్సేన్‌హాజరయ్యారు. వారి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులుగా వార్త విలేఖరి దవలత్ ఖాన్ ను ఉపాధ్యక్షుడిగా ప్రజాశక్తి విలేఖరి ప్రభాకర్ నాయుడును. గౌరవ అధ్యక్షులుగా. సూర్య విలేకరి శరత్ బాబును. ఎన్నుకున్నారు. కార్యదర్శులుగా పల్లె వాణి బ్యూరో ఇన్చార్జ్ కిరణ్ కుమార్ ను మరియు.నలివేణి ఎక్స్ప్రెస్ స్టాఫ్ రిపోర్టర్ మహబూబ్ బాషా, రిపోర్టర్ అబ్దుల్లా.వర్షం రిపోర్టర్ ఎర్రన్న. నలివేణి ఎక్స్ప్రెస్ మండల రిపోర్టర్ ఇస్మాయిల్ .ఇసాక్ మినల్లా.తదితరులను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర జిల్లా నాయకులు మాట్లాడుతూ విలేకర్ల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ తరపున పోరాటాలు డిమాండ్లను పరిష్కరించుకునేందుకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. మండలంలో నెలకొని ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేసి ప్రతి విలేకరి తమ వృత్తికి కోరారు. విలేకరులు ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులను కార్యవర్గ సభ్యులను రాష్ట్ర జిల్లా నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిఐటియు జిల్లా కార్యదర్శి జే మోహన్ సిఐటియు మండల కార్యదర్శి గుంటప్ప తదితరులు పాల్గొన్నారు తమ వృత్తికి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం అనంతరం రాష్ట్ర జిల్లా అధ్యక్షులను విలేకరులు ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులను కార్యవర్గ సభ్యులను రాష్ట్ర జిల్లా నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిఐటియు జిల్లా కార్యదర్శి జే మోహన్ సిఐటియు మండల కార్యదర్శి గుంటప్ప తదితరులు పాల్గొన్నారు.

సోమవారం 12-01-2026

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1



# మేడారం జాతర అభివృద్ధి పనుల పర్యవేక్షణ

**మేడారం జాతర పర్యటనలో మానవత్వానికి నిదర్శనం.తప్పిపోయిన చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో, జనవరి 11( పల్లె వెలుగు )

జాతరలో పిల్లలు, వృద్ధుల భద్రతపై ప్రత్యేక సూచనలు, తప్పిపోయిన వారి కోసం ప్రత్యేక మిస్సింగ్ క్యాంపులు ఏర్పాటు.ఆదివారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద జరుగుతున్న పనులను మరియు హరిత హోటల్ క్రాస్ వద్ద జరుగుతున్న సర్కిల్ సుందరీకరణ పనులను అలాగే ఊరట్టం క్రాస్ వద్ద సుందరీకరణ పనులను, జంపన్న వాగు వద్ద దుస్తులు మార్చుకునే గదులు, స్నాన ఘట్టాల వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేఖన్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో మంత్రి సీతక్క పరిశీలించారు. మేడారం జాతర పర్యటనలో భాగంగా జంపన్న వాగు వద్ద జాతర పనులను పర్యవేక్షిస్తున్న సమయంలో మంత్రి సీతక్క మానవత్వానికి నిదర్శనంగా నిలిచారు. ఈ సందర్భంగా ఒక చిన్నారి తల్లిదండ్రుల నుంచి తప్పిపోయి ఉన్నట్లు గమనించిన మంత్రి సీతక్క, వెంటనే ఆ చిన్నారిని చేతుల్లోకి తీసుకుని ఆమె తల్లిదండ్రులను గుర్తించేందుకు అధికారులను కోరారు.మంత్రి ఆదేశాల మేరకు స్పందించిన అధికారులు తక్షణమే చిన్నారి తల్లిదండ్రులను గుర్తించారు. అనంతరం ఆ చిన్నారిని మంత్రి సీతక్క స్వయంగా వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సంఘటన అక్కడున్న భక్తులను ఎంతగానో కదిలించింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మేడారం జాతరలో చిన్నపిల్లలు, వృద్ధులను అత్యంత జాగ్రత్తగా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. వారిని ఎక్కడా ఒంటరిగావదిలివేయకూడదనిఎవరైనా తప్పిపోయినట్లయితే వెంటనే సమీపంలో ఉన్న యూనిఫాం ధరించిన పోలీస్ సిబ్బందిని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే మేడారం జాతరలో తప్పిపోయిన వారి కోసం ప్రత్యేకంగా 'మిస్సింగ్ క్యాంపులు' ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ క్యాంపుల ద్వారా తప్పిపోయిన వారిని



త్వరగా గుర్తించి వారి కుటుంబ సభ్యులకు చేర్చేలా చర్యలు తీసుకుంటున్నామని ఆమె వివరించారు. భక్తుల భద్రతే ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యమని, అందరూ సహకరించి జాతరను సురక్షితంగా నిర్వహించుకోవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

# వడ్డే ఓబన్న ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



జనవరి 11( పల్లె వెలుగు )

ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ..స్వాతంత్ర సమరయోధుడు, రేనాటి వీరుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు వినుకొండ పట్టణంలో నరసరావుపేట రోడ్డులో ఉన్న వడ్డే ఓబన్న విగ్రహానికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.జీవీ మాట్లాడుతూ...వడ్డే ఓబన్న ప్రదర్శించిన సాహసాలు చిరస్మరణీయమని కొనియాడారు.దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన ఇలాంటి మహనీయుల చరిత్రను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయకులు, జనసేన నాయకులు శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.?

# తెలంగాణ విశ్వ బ్రాహ్మణ సంఘం సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే నాయిని





250



గజాల

జనవరి 11 పల్లె వెలుగు దినపత్రిక:

వరంగల్ లోని కీర్తి గార్డెన్‌లో తెలంగాణ విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వారి ఆహ్వానం మేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు విశ్వబ్రాహ్మణ కుల దైవం చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, గత ఎన్నికల్లో విశ్వబ్రాహ్మణ సంఘాల కుటుంబ సభ్యులు ఏకతాటిపై నిలబడి సహకరించిన తీరు అభినందనీయమని తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నివసిస్తున్న విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులందరం సమన్వయంతో కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి విశ్వబ్రాహ్మణ కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో విశ్వబ్రాహ్మణుల కోసం ఆత్మగౌరవ భవన నిర్మాణానికి స్థలాన్ని ఇప్పటికే కేటాయించామని తెలిపారు. ఈ భవనం సంఘ కార్యకలాపాలకు కేంద్రంగా ఉండేలా పూర్తి సహకారం అందిస్తామని అన్నారు.అదేవిధంగా ఇంటి స్థలాలు కలిగిన విశ్వబ్రాహ్మణ కుటుంబాలకు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద తప్పకుండా ఇళ్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. విశ్వబ్రాహ్మణుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని, ఈ వర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు స్పష్టం చేశారు.

# మాచర్ల 13వ వార్డులో స్వర్ణాంధ్ర ,స్వచ్ఛ ఆంధ్ర

జనవరి 11( పల్లె వెలుగు )



మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు గారి యొక్క పర్వేక్షనలో డ్రైనేజీ కాలువలు శుభ్రం చేస్తున్న శ్రీ రామకృష్ణ సేవా సమితి సభ్యులు.

, శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో 11.01 .2026 ఆదివారం 12వ విడత స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ్ర కార్యక్రమం మాచర్ల 13వ వార్డులో అనగా యాగంటి మల్లికార్జున రావు గారి ఇంటిదగ్గర బజారులో నిర్వహించినట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవింద రెడ్డి తెలిపారు . మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు గారి యొక్క ఆదేశాల మేరకు ఆయన పర్యవేక్షణలో ఈ స్వర్ణాంధ్ర , స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించినట్లు గోవిందరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి గారు మాట్లాడుతూ స్వామి వివేకానంద, మహాత్మా గాంధీ, మన ప్రధానమంత్రి వర్యులు పూజ్యులు పెద్దలు నరేంద్ర మోడీ గారి యొక్క స్ఫూర్తితో మరియు మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారి యొక్క స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం ఉదయం 7 గంటల నుండి 10గంటల వరకు నిర్వహిస్తున్నట్లు మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. మాచర్ల 13 వార్డులోని డ్రైనేజీ కాలువల లో పేరుకుపోయినటువంటి మట్టిని బయటకు తీసేసి కాలువల లో నీరు పారే విధంగా శుభ్రం చేసినట్లు ఈ సందర్భంగా గోవింద రెడ్డి తెలియజేశారు. మానవసేవయే, మాధవసేవ అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో, పరిశుభ్రతలోనే పరమాత్ముడు ఉన్నాడు అన్న మహాత్మా గాంధీ స్ఫూర్తితో ఈ స్వర్ణాంధ్ర ,స్వచ్ఛంద కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు గోవిందరెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా శ్రీ రామకృష్ణ సేవాసమితి వారికి సహకరించి ఈ స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఆదివారం పాల్గొని మన మాచర్లను గ్రీన్ మాచర్ల, స్వచ్ఛ మాచర్ల గా తయారు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీచర్ గంద్రకోట శివ సుందర ప్రసాద్ గారు, అంగన్వాడీ టీచర్ సిహెచ్. రుక్మిణి గారు, తాడూరి శ్రీనివాసచారి గారు, సుందరమ్మ గారు ,తాడూరి కళ్యాణి, విద్యార్థులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ముందుండే పోరాడేదీ ఎర్రజెండా

**-సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మం లో జనవరి 18 జరుగు బహిరంగ సభను జయప్రదం చేయండి.**

బేతంచెర్ల పల్లెవెలుగు (జనవరి 11):-




దేశవ్యాప్తంగా ప్రజా సమస్యలపై ముందుండి పోరాడే పార్టీ ఎర్రజెండా సిపిఐ జెండా అని సిపిఐ శత జయంతి ముగింపు ఉత్సవాల సందర్భంగా జనవరి 18 తేదీన ఖమ్మం నగరంలో భారీ బహిరంగ సభ జరుగుతున్న సందర్భంగా సిపిఐ నంద్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో జనవరి11,12,13. తేదీలలో జిల్లాలోని 29 మండలాలలో ప్రచార జీపు జాతను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే.రామాంజనేయులు జెండా ఊపి ప్రారంభించారు. ప్రచార జీపు జాతకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు నాయకత్వంలో ముందుకు సాగుతుందని బేతంచర్ల పట్టణంలో జరిగిన సభకు సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్ యన్నా అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి రంగనాయుడుమాట్లాడుతూ.భారత దేశాన్ని పరిపాలిస్తున్న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర పోరాట కాలంలో 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో సిపిఐ ఆవిర్భావించి బ్రిటిష్ పాలకుల నిర్బంధాలను ఎదిరించి అనేక కుట్ర కేసులను బనాయించిన సంపూర్ణ స్వాతంత్రం కావాలని సిపిఐ మొట్టమొదటి తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆ పోరాటంలో అశేష త్యాగాలు చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడారు.భారతదేశంలో పాలిస్తున్న పాలకులు స్వాతంత్ర ఉద్యమంలో ఏ మాత్రం పాల్గొనక బ్రిటిష్ పాలనకు తలవంచిన వారసులు నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పరిపాలిస్తుందని ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుకరిస్తూ అంబానీ, అదానిలకు ఊడిగం చేస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ వామపక్షాలు పోరాడి సాధించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని చేసే కుట్రలో నూతన చట్టాన్ని తేవడం దానికి గాంధీని చంపిన గాడ్సే పేరును రూపొందించడం దుర్మార్గమని ఇలాంటి పాలనకు వత్తాసు పలుకుతున్న రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రాయలసీమకు తాగునీటి సాగునీటి కోసం ఎత్తిపోతల పథకం పనులను నిలిపివేయడం రాయలసీమ రైతాంగాన్ని. ప్రజలను అన్యాయం చేయడమేనని అన్నారు.ముగింపు సభ పోరాటాల కింద ఖమ్మం నగరంలో జనవరి 18 జరుగుతుందని నేడు దేశంలో నెలకొని ఉన్న అత్యంత ప్రమాదకరమైన మతోన్మాద కార్పెట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి సిపిఐ లక్షలాది మందితో బహిరంగ సభ నిర్వహించి అనంతరం ప్రజాప్రయోజన పరిరక్షణ కోసం రెండు రోజులపాటు సిపిఐ జాతి సమితి సమావేశాలు నిర్వహించి ప్రజా పోరాటాలకు సన్నద్ధం చేయడానికి దోహదపడుతుందని జిల్లాలోని ప్రజలు నాయకులు కార్యకర్తలు, ఖమ్మంలో జరిగే ప్రదర్శన బహిరంగసభకు జయప్రదం చేయాలని పై నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు. కే రాధాకృష్ణ పి సుంకయ్య. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి, మండల సహాయ కార్యదర్శి తిరుమలేష్, పట్టణ కార్యదర్శి నాగరాజు , ఆశ వర్కర్లు మహాలక్ష్మి, పుష్పావతి,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ కుమార్, సీపీఐ సీనియర్ నాయకులు ఎర్రగుడిరాముడు నాగేశ్వరరావు, శ్రీరాములు,శివ, శ్రీను ,బాలు, రవి, గోపి,మధు, ఎల్లకృష్ణ, ప్రదీప్ ,మారుతి, మదన్మావలి,రవి,రామదాసు,అర్జున్ తదితరులుపాల్గొన్నారు.

# ఖతర్‌లో తెలంగాణ ప్రముఖురాలికి నారీశక్తి సమ్మాన్ ఆవార్డు

జనవరి 11( పల్లె వెలుగు )




తెలంగాణ ప్రముఖురాలు నందిని అబ్బగౌనికి నారీ శక్తి సమ్మాన్ అవార్డు దక్కింది. ఖతర్–భారత ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే దిశగా భారతీయ సాంస్కృతిక వైభవానికి చేసిన కృషిని గుర్తిస్తూ నందినిని ఈ పురస్కారానికి ఎంపిక చేశామని భారతీయ ఎంబసీ ఒక ప్రకటనలో వెల్లడించింది.చీఋతీఱ ాష్ట్రున్ఱ ాాఋతీస: ఖతర్‌లో తెలంగాణ ప్రముఖురాలికి నారీశక్తి సమ్మాన్ ఆవార్డుచీఋతీఱ ాష్ట్రున్ప్ట్రఱ ాఋఎఋఅ ాాఋతీసఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి: నందిని అబ్బగౌని .. ఖతర్‌లో పరిచయం అక్కర్లేని పేరు. వినూత్న సాంస్కృతిక కార్యక్రమాలతో ఎడారి దేశం ఖతర్‌లో భారతీయతను ప్రతిబింబిస్తున్న ఆమె ఎడారి దేశంలో బతుకమ్మ ఆడబిడ్డగా కూడా ప్రాచుర్యం పొందారు. గల్ఫ్ దేశాలలో సాంస్కృతిక, సాహితీ రంగాలలో తెలంగాణ అనే పదం ఉచ్చరించడానికి ఉద్దండులు సైతం వెనుకంజ వేస్తున్న కాలంలో తన గడ్డ గురించి గొప్పగా చెప్పి 'నా తెలంగాణ.. కోటి రత్నాల వీణ' అని గొంతెత్తి చాటిన యువ వీర నారి.

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

సోమవారం 12-01-2026


## గుగులోత్ బిక్కు నాయక్ దశ దిన కర్మలో పాల్గొని, చిత్ర పటానికి నివాళులు అర్పించిన ఆ గ్రామ ప్రజలు



నూతనకల్ మండలం పల్లె వెలుగు

బక్క హేమ్లాతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ బిక్కు నాయక్ గారి దశ-దిన కర్మ లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బక్క హేమ్లాతండా గ్రామ సర్పంచ్ గుగులోత్ క్రిష్ణ నాయక్ గారు ఈ కార్యక్రమంలో గుగులోత్ లక్పతి నాయక్, గుగులోత్ బాల నాయక్, మూడ్ పచ్య నాయక్, గుగులోత్ సోమ్లా నాయక్, కేతావత్ బాలు, మూడ్ చందు, గుగులోత్ సురేందర్, గుగులోత్ రామూర్తి, పత్తులోత్ దామోదర్, మూడ్ శంకర్, మూడ్ బాలు, మూడ్ రవి. తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ విద్యార్థి మృతి






మహానంది, పల్లె వెలుగు

మహానందిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి విజయ్ (13) ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారని మహానంది ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు..ఈనెల 6వ తేదీన పాఠశాల ఆవరణలో ప్రమాదవశాత్తు కిందపడి తలకు ఇనుప కడ్డి గుచ్చుకోవడంవల్ల తీవ్రంగా గాయపడి కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. కోలుకోలేక మృతి చెందినందున తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.విజయ్ కుటుంబాన్ని ఆదుకుంటాం.మహానందిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో చదువుతూ ప్రమాదవశాత్తు మరణించిన విజయ్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఐటీడీఏ పీవో శివప్రసాద్ చెప్పారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యాలు తెలిపారు. ప్రభుత్వం ద్వారా మృతుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తామని, రూ. 2 లక్షల వరకు ఆర్థిక సాయాన్ని, తమ ఐటీడీఏ తరుపున సాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపినట్లు అన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని కాల్చిన దుండగులు



మహానంది,పల్లె వెలుగు

మహానంది మండలం గోపవరం గ్రామంలో గుర్తుతెలియని దుండగులు ద్విచక్రవాహనాన్ని కాల్చి వేశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన గుర్రం మల్లికార్జున తన ఇంటిముందు ఉంచిన ద్విచక్రవాహనాన్ని శనివారం అర్ధరాత్రి తర్వాత నిప్పు పెట్టి కాల్చినట్లుగా తెలిపారు. తాను ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో కాలిన వాసన, ఎగిసిన మంటలు, టయరు పగిలిన శబ్ధం రావడంతో మెలుకువ వచ్చి బయటకు వచ్చి చూడగా కాలిపోతున్న వాహనాన్ని ఆర్పడం జరిగిందన్నారు. ఈ విషయంపై మహానంది పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతున్నామని మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు.



## ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఐ.కె ఆయిల్ ఫ్యాక్టరీ





**-విషపూరిత రసాయనిక వ్యర్థాలను వెదజల్లుతున్న ఆయిల్ ఫ్యాక్టరీలు.ఆయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి సిపిఎం పార్టీ**

ఆదోని పల్లె వెలుగు జనవరి 11

ఆదోని పట్టణంలోని దేవినగర్ కాలనీ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఫ్యాక్టరీల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు ఈరన్న, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న, పట్టణ కమిటీ సభ్యులు వీరేష్, వెంకటేష్, అజీమ్ ఖాన్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు రవి, శ్రీనివాసులు, తెలిపారు. దేవి నగర్ కాలనీ నందు ప్రజలు ఫ్యాక్టరీల వల్ల వచ్చే దుమ్ము, ధూళి, రసాయన,విష కాలుష్యంతో అవస్థలు పడుతున్న దేవినగర్ కాలనీ నందు సిపిఎం పార్టీ బృందం పరిశీలించి, అక్కడి మహిళలలు, కాలనీవాసులతో మాట్లాడడం జరిగింది. వీరు మాట్లాడుతూ చుట్టుపక్కల ఫ్యాక్టరీల వల్ల వచ్చే రసాయనాలు, దుమ్ము, ధూళితో అక్కడి ప్రజలు శ్వాసకోశ సంబంధిత జబ్బులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు.ఫ్యాక్టరీల యాజమాన్యం సరైన జాగ్రత్తలు తీసుకోక పోవడంతో అక్కడి ప్రజలు నానావస్థలు పడుతున్నారని వారు అన్నారు. అయితే సంబంధిత అధికారులు మాత్రం అటువంటి వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్లుగా ఉండటంతోనే ఫ్యాక్టరీల యజమాన్యం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వారు తెలియజేశారు. పక్కనే ఉన్న ఐ.కే ఫ్యాక్టరీ యజమాన్యం ఫ్యాక్టరీల నుండి వెలువడే వ్యర్థాలు,చెడు రసాయనాలు పక్కనే ఉన్న స్థలాలలో వదిలి వేయడంతో భూమి పూర్తిగా తెల్లబారిన పరిస్థితి ఉందని, అదేవిధంగా చుట్టుపక్కల చెట్లు మొత్తం ఎండి, మాడిపోయే పరిస్థితి కనబడుతుందని వారు తెలిపారు. ఇలాంటి భయంకరమైన రసాయనిక వ్యర్థాలు ప్రజల నివసించే ప్రాంతాలలో వదిలేయడంతో శ్వాసకోశ వ్యాధులతో అనారోగ్యాలు గురయ్యే పరిస్థితి ఉందని వారు తెలిపారు.కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న ఫ్యాక్టరీల యజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేయగలమని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వాన్ని గవర్నర్ వెంటనే భర్తరఫ్ చేయాలి






**-గడ్డం నారాయణ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ద్రోహిగా చంద్రబాబు చరిత్రలో మిగిలిపోతారు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రైతు విభాగ అధికార ప్రతినిధి గడ్డం నారాయణ రెడ్డి,**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 11

తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన తాజా వ్యాఖ్యల నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చరిత్రలో రాయలసీమ ద్రోహిగా నిలిచిపోతారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగ అధికార ప్రతినిధి, ఎమ్మిగనూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు గడ్డం నారాయణ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారుఆదివారం ఎమ్మిగనూరు లో తమ స్వగృహం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు పాలనలో అమరావతి తప్ప రాయలసీమ ప్రాంతానికి నిధులు గానీ, సాగునీటి ప్రాజెక్టులు గానీ పట్టించుకున్న దాఖలాలు లేవని మండిపడ్డారురాయలసీమ ప్రజల జీవనాధారమైన సాగునీటి అంశంలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పరస్పరం కుమ్మక్కై తీవ్ర అన్యాయానికి పాల్పడుతున్నారని ఆరోపించారురాయలసీమకు నీళ్లు రాకుండా అడ్డుకుంటున్న చంద్రబాబుతమ స్వలాభం, రాజకీయ ప్రయోజనాల కోసమే రాయలసీమ ప్రజల జీవనాడిగా చెప్పుకునే కృష్ణా జలాలు సీమకు చేరకుండా అడ్డుకట్ట వేస్తున్నారని గడ్డం నారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.రాయలసీమ ప్రాంతానికి చంద్రబాబు నాయుడు చేసిన ఈ దుర్మార్గాన్ని వైఎస్సార్‌సీపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారుఇంతటి అన్యాయం చేసిన చంద్రబాబు నాయుడిని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని స్పష్టం చేశారు.రాష్ట్రానికి, రాయలసీమకు ద్రోహం చేస్తున్న ప్రభుత్వంలో మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా కొనసాగడానికి వారికి ఎలాంటి నైతిక హక్కు లేదని పేర్కొన్నారుప్రజల ప్రయోజనాలు కాపాడలేని ఈ నాయకులు చరిత్రలో చరిత్రహీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారుజగన్ మోహన్ రెడ్డి పై కక్షతోనే అడ్డంకులుగతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జగన్ మోహన్ రెడ్డి కి మంచి పేరు వస్తోందన్న భయంతో, చంద్రబాబు నాయుడు తెలంగాణలోని టీడీపీ కార్యకర్తల ద్వారా కేసులు వేయించి, సాగునీటి ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నం చేశారని గుర్తు చేశారుబీవీ జయ నాగేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదంతెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కండిచకపోగ వైయస్ జగన్ మోహన్ రెడ్డి పై నింద లు వేయడం సరికాదు.హంద్రీ నివా కాలువ వెడల్పు చేసి 2005 నుంచి 2009 లోపు పూర్తి చేసింది వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాదా బీసీ 1981 లో మొదలు పెట్టింది అప్పటి ఉమ్మడి సీఎం అంజయ్య కాదామల్లెల ఎత్తి పోతల పథకం 2004 నుండి 2009 మధ్యన మొదలు పెట్టి పనులు చేయగా దాన్ని పూర్తి చేసింది 2019 నుండి 2024 మధ్య పూర్తి చేసింది వై,యస్ జగన్ మోహన్ రెడ్డి కాదాకర్నూలు జిల్లా విషయానికి వస్తే గోనెగండ్ల మండలం,గాజుల దిన్నె ప్రాజెక్ట్ ను పూర్తి చేసింది అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కాదా2019 – 2024 మధ్యన ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి, వై,ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గాజుల దిన్నె ప్రాజెక్ట్ ఎత్తును పెంచి ఒక టీఎంసీ ఎక్స్ట్రా స్టోరేజ్ కల్పించడం నిజం కాదాజయ నాగేశ్వర రెడ్డి ఎత్తును తగ్గించాలి అని కోరడం ఎంత వరకు సబబు.ఆల్మట్టి ఎత్తును పెంచుతుంటే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కోర్ట్ ల లో కేసులు వేస్తుంటే, మీరు ఇక్కడ ఎత్తును తగ్గించాలి అని అనడం సరైనదాఎమ్మిగనూరు ప్రాంతం లో ఐ డి సి స్కీమ్స్ తెచ్చిన ఘనత చెన్న కేశవ రెడ్డి గారిది కాదాస్వర్గీయ బీవీ మోహన్ రెడ్డి గురురాఘవేంద్ర ప్రాజెక్ట్ ను ప్రారంభించి అధికారం కోల్పోతే, దాన్ని పూర్తి చేసిన ఘనత అప్పటి ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి ది కాదాపులికనుమ ప్రాజెక్ట్ ను మొదలు పెట్టి పూర్తి చేసిన ఘనత చెన్నకేశవ రెడ్డి మరియు వై,యస్ రాజా శేఖర్ రెడ్డి ది కాదాదాని నుంచి ఎల్ ఎల్ సి ద్వారా ఎమ్మిగనూరు కు సాగు, త్రాగు నిరు అందించి ఈ రోజు వేసవి లో కానీ ఎమ్మిగనూరు టౌన్ కు త్రాగు నీరు అందించిన ఘనత చెన్నకేశవ రెడ్డిది కాదాగురు రాఘవేంద్ర ప్రాజెక్ట్ లో ఒక కోటి ఇరవై లక్షల తో టెండర్ కు పిలిస్తే మంత్రాలయం నియోజకవర్గం లో పనులు పూర్తి చేసి, ఎమ్మిగనూరు నియోజకవర్గం లోని రెండు సార్లు టెండర్ కు పిలిస్తే టెండర్ వేసి పనులు ప్రారంభం కాకా పోవడానికి కారణం ఏంటి దాని వెనుక ఉన్న ఆంతర్యం ఏంటిగుండ్రేవుల =ఙూ ప్రారంభించి అవి కృష్ణా ట్రిబ్యునల్ లో కేసు వేయించి ఫిబ్రవరి 2022 లో దాన్ని నిలుపుదల చేసిన ఘనత మీదే కాదాకేవలం తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షి గా చంద్రబాబు తో రాయలసీమ ఎత్తి పోతల పథకం ను నిలిపి వేసినాము అని చెప్పిన దాన్ని డైవర్ట్ చేయడం కోసం వీరు నానా తంటా లు పడటం చూస్తే ప్రజలు నవ్వుకుంటున్నారు..కేవలం వాళ్ళ అధినాయకుడు ను ఓటుకు నోటు కేసులో రక్షించుకోవడం కోసమే మీ ప్రయత్నం తప్ప రాయలసీమ ప్రాంత వాసులకు మేలు చేయడం కోసం కాదుమీకు నిజం గా చిత్త శుద్ధి ఉంటే కిందా పైన మీ ప్రభుత్వలు ఉన్నాయికృష్ణా ట్రిబ్యునల్ నీటి వాటలు సాధిస్తే ప్రజలు హర్షిస్తారు కానీ డైవర్షన్ పాలిటిక్స్ తో ప్రజల మెప్పును పొందలేరుఎర్రకోట చెన్నకేశవ రెడ్డి రైతు బంధావుడు అని నిజాలను ఎంత దాచినా ప్రజలలో దాచలేరనిఎమ్మిగనూరు చరిత్రలో రైతులకు నిజమైన మేలు చేసిన ఏకైక నాయకుడు ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి గారని ఆయన రైతు బంధువని యావత్ నియోజకవర్గ ప్రజలకు, రైతులకు స్పష్టంగా తెలుసని గడ్డం నారాయణ రెడ్డి అన్నారురాయలసీమ రైతుల పక్షాన పోరాటం కొనసాగుతుందిరాయలసీమ రైతుల పక్షాన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.లేని యెడల మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి సూచనలతో , రాయలసీమ రైతులతో కలిసి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యమ బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

# సమ్మక్క సారలమ్మ జాతర తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక














**-ప్రపంచానికి జాతరను పరిచయం చేస్తాం.జాతర కోసం 251 కోట్లు వేచిస్తున్నాం.15 కల్లా జాతర పనులు పూర్తి. మేడారం లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.**

ములుగు జిల్లా బ్యూరో, జనవరి 11 పల్లె వెలుగు

సమ్మక్క సారలమ్మ జాతర కేవలం గిరిజనుల పండుగ మాత్రమే కాదు ఈ వేడుక తెలంగాణ గుండె చప్పుడు ఆత్మ గౌరవ ప్రతీక అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన మేడారంలో జాతర పనులను మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి జాతర ఏర్పాట్ల పై సమీక్షించి తదుపరి మీడియా తో మాట్లాడారు. తరువాత అమ్మవారులను దర్శించుకున్నారు. సమ్మక్క సారలమ్మ జాతర విశిష్టతను, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా శాశ్వత నిర్మాణాలతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు జరుగుతున్నాయని తెలిపారు. ఈ జాతర ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం 251 కోట్లు ఖర్చు చేస్తుందని ఇందులో జాతర నిర్వహణ కోసం 150 కోట్లు శాశ్వతంగా గుడి నిర్మాణ పనులకు గాను 101 కోట్లు విచ్చిస్తున్నట్టు వివరించారు. నిధుల ఖర్చు చేయాల్సిన పనులు అన్ని విషయాలను మేడారంలో సమీక్షించి ఇక్కడికి ఇక్కడే నిర్ణయాలు చేసినట్టు డిప్యూటీ సీఎం మీడియాకు వివరించారు. రెండు రోజుల్లో పనులు పూర్తి కాబోతున్నాయని తెలిపారు. ఇప్పటికీ జాతర పనులు సగటున 85శాతం పూర్తి చేశారు. మిగిలిన పనులు 15వ తేదీ వరకు పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. జాతర సందర్భంగా అవసరమైన నిధులు విడుదల చేశాం, పూర్తి చేసిన పనులకు 24గంటల్లో బిల్లులు మంజూరు చేస్తున్నామని డిప్యూటీ సీఎం అధికారులకు తెలిపారు. గతం లో జాతర నిర్వహణకు 75 కోట్లు, 100 కోట్లు ఖర్చు చేస్తే తమ ప్రభుత్వం 251 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు.ప్రధానంగా ఆరోగ్య, విద్యుత్, పంచాయతీ శాఖ అధికారులు జాతర పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని వీరితో పాటు యావత్ శాఖల సిబ్బంది అధికారులు జాతర ను సీరియస్ గా తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ, మేడారానికి ఈ రోజు ప్రతి గంటకు సగటున వెయ్యి వాహనాలు చేరుకున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో వాహనాల రాక మరింతగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ రోజు దాదాపు ఐదు లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని వెల్లడించారు. మేడారం జాతర పనులపై తాను అక్కడే ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తానని మంత్రి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, జాతర సమయంలో ప్రజల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. తొక్కిసలాట వంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రౌడ్ కంట్రోల్‌కు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు తమ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు.అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, మేడారం జాతరను కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మేడారం జాతర తెలంగాణ గుండె చప్పుడుగా, ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. జాతరకు సంబంధించిన నిధులు, అవసరమైన సామగ్రి అన్నింటినీ తక్షణమే మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారానికి రానున్న నేపథ్యంలో అక్కడే కేబినెట్ సమావేశం నిర్వహించేలా ప్రణాళిక రూపొందించినట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జాతర పర్యవేక్షణ కోసం రూ.150 కోట్లను విడుదల చేశామని, ఇందులో దేవాలయానికి మాత్రమే రూ.101 కోట్లను వెచ్చించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ మేడారం మహాజాతరను అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.మేడారం జాతర పనులపై ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక సమీక్ష. చేశారు.మేడారం మాస్టర్ ప్లాన్‌తో దర్శన సామర్థ్యం పెంపు.ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మేడారం జాతర పనుల పురోగతిపై ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్రపంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మేడారంలో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర తొలుత జాతర పనుల వివరాలను మంత్రులకు వివరించారు. దాదాపు పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను ఈ నెల 15వ తేదీలోపు పూర్తిచేస్తామని ఆయన వెల్లడించారు. ఆర్అండ్‌బీ శాఖకు సంబంధించిన కొన్ని పనులు స్వల్పంగా మిగిలి ఉన్నప్పటికీ, నిత్యం భక్తుల రద్దీ దృష్ట్యా కొంత ఆలస్యం అయినా నిర్ణీత గడువులోగా అన్ని పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.మేడారం మాస్టర్ ప్లాన్‌లో భాగంగా మేడారం ప్రాంతాన్ని పూర్తిగా కోర్ ఏరియా, పెరిఫెరల్ ఏరియాలుగా విభజించినట్లు కలెక్టర్ తెలిపారు. కోర్ ఏరియాలో కేవలం దేవాలయ ప్రాంతం మాత్రమే ఉండేలా రూపకల్పన చేశామని చెప్పారు. గత జాతరలో కోర్ ఏరియా విస్తీర్ణం సుమారు 32 వేల చదరపు అడుగులు ఉండగా, ఈసారి దాన్ని 54 వేల చదరపు అడుగులకు పెంచినట్లు వివరించారు.గతంలో ఒకేసారి సుమారు 3 వేల మంది భక్తులు దర్శనం చేసుకునే అవకాశం ఉండగా, ఈసారి ఒకేసారి 8 వేల మంది భక్తులు దర్శనం చేసుకునేలా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించినట్లు తెలిపారు. మేడారం జాతర లైవ్ కవరేజ్‌కు అనుకూలంగా నాలుగు మీడియా వాచ్ టవర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.గద్దెల ప్రాకారాన్ని గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా రూపొందిస్తూ మొత్తం 8 గేట్లను నిర్మించామని, ప్రాకార గోడలపై ఆదివాసీ జీవనశైలి ప్రతిబింబించేలా ప్రత్యేక శిల్పాలను చెక్కినట్లు కలెక్టర్ సమీక్ష సమావేశంలో వివరించారు. జాతర ఏర్పాట్లన్నీ సంప్రదాయాలకు భంగం కలగకుండా, భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టినట్లు అధికారులు మంత్రులకు వివరించారు.అనంతరం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులతో పనుల పురోగతిని విడివిడిగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ శాఖ పనులను నిర్దిష్ట గడువులోగా అన్ని పనులు తప్పనిసరిగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.జాతర క్యూ లైన్లకు సంబంధించిన పనుల పురోగతిని ఈఈ పంచాయతీ రాజ్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రెండు క్యూ లైన్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. ప్రాకారం మరియు క్యూ లైన్ మధ్య సుమారు 12 అడుగుల లోతు వ్యత్యాసం ఉన్న ప్రాంతాలను మట్టితో నింపి ఈ నెల 15లోపు పూర్తి చేస్తామని తెలిపారు. క్యూ లైన్‌ల కోసం మొత్తం 1,086 రైలింగ్ ఫ్యాబ్రికేషన్ సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. దేవాలయ పరిసరాల్లో ల్యాండ్‌స్కేపింగ్ పనులపై జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ వివరణ ఇచ్చారు. ఆలయం వెనుక భాగంలో ఒక భాగం పనులు పూర్తయ్యాయని, మరో ప్రాంతంలో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.విద్యుత్ శాఖకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులు మంత్రికి వివరించారు. రెండు సబ్ స్టేషన్ల నుంచి మేడారానికి విద్యుత్ సరఫరా చేస్తున్నామని, షార్ట్ సర్క్యూట్‌లు, విద్యుత్ చోరీలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు.పారిశుధ్య పనులపై డీపీఓ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి, కుంభమేళాను ఉదాహరణగా తీసుకుని అక్కడ అమలు చేసిన ఉత్తమ విధానాలను మేడారంలోనూ అనుసరించాలని ఆదేశించారు. పరిశుభ్రత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని స్పష్టం చేశారు.రవాణా ఏర్పాట్లపై ఆర్‌టీసీ డీఎం వివరాలు అందజేశారు. జాతర కోసం మొత్తం 3,600 బస్సులను 51 పాయింట్ల నుంచి నడుపుతున్నామని తెలిపారు. గత జాతరలో సుమారు 16 లక్షల మంది భక్తులు ఆర్‌టీసీ బస్సుల్లో ప్రయాణించగా, ఈ ఏడాది దాదాపు 20 లక్షల మంది భక్తులు బస్సుల్లో జాతరకు రానున్నట్లు అంచనా వేస్తున్నామని వెల్లడించారు. ప్రజారోగ్యంపై ములుగు జిల్లా డీఎంహెచ్‌వో శాఖ పనులను వివరించారు. గద్దెల సమీపంలోని టీటీడీ కళ్యాణ మండపంలో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశామని, అలాగే 30 పిరిఫెరల్ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదనంగా '108' అంబులెన్స్ 30 అందుబాటులో ఉంచుతున్నామని వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి, 24ఇ7 స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు.పోలీస్ శాఖ ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ వివరాలు వెల్లడించారు. జాతర విధులకు మొత్తం 13 వేల మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. 480 సీసీ కెమెరాలు, 20 డ్రోన్‌లతో నిఘా ఏర్పాటు చేశామని, నేర నియంత్రణ కోసం పొరుగు జిల్లాల నుంచి ప్రత్యేక బృందాలను కూడా మోహరించినట్లు చెప్పారు. అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకునేలా ముందస్తు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. దేవాలయ లైటింగ్‌కు సంబంధించి, టీటీడీలో పని చేసిన అనుభవం కలిగిన ప్రత్యేక ఏజెన్సీని నియమించినట్లు అధికారులు మంత్రులకు వివరించారు. లైటింగ్ ప్రోటోటైప్‌ను మంత్రులకు ప్రదర్శించగా, లైటింగ్ పూర్తిగా ఆదివాసీ సంస్కృతి ప్రతిబింబించేలా ఉండాలని మంత్రులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ, మేడారానికి ఈ రోజు ప్రతి గంటకు సగటున వెయ్యి వాహనాలు చేరుకున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో వాహనాల రాక మరింతగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ రోజు దాదాపు ఐదు లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని వెల్లడించారు. మేడారం జాతర పనులపై తాను అక్కడే ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తానని మంత్రి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, జాతర సమయంలో ప్రజల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. తొక్కిసలాట వంటి సంఘటనలు

జరగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రౌడ్ కంట్రోల్‌కు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు తమ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు.అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, మేడారం జాతరను కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మేడారం జాతర తెలంగాణ గుండె చప్పుడుగా, ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. జాతరకు సంబంధించిన నిధులు, అవసరమైన సామగ్రి అన్నింటినీ తక్షణమే మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారానికి రానున్నట్లు వెల్లడించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జాతర పర్యవేక్షణ కోసం రూ.150 కోట్లను విడుదల చేశామని, ఇందులో దేవాలయానికి మాత్రమే రూ.101 కోట్లను వెచ్చించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ మేడారం మహాజాతరను అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్ అండ్ బి ఈ ఎన్ సి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## న్యూజిలాండ్‌పై 4 వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం




పల్లె వెలుగు

ఈ విజయంతో 3 మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలో నిలిచింది. న్యూజిలాండ్‌పై 4 వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం.. సిరీస్‌లో 1-0 ఆధిక్యం వడోదర, జనవరి 11: వడోదరలోని కోటాంబి స్టేడియంలో జరిగిన మొదటి వన్డేలో భారత్ అద్భుత ప్రదర్శనతో న్యూజిలాండ్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించింది. న్యూజిలాండ్ నిర్ణయించిన 301 రన్స్ టార్గెట్‌ను భారత్ 306/6తో ఛేజ్ చేసి విజయం సాధించింది. ఈ విజయంతో 3 మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలో నిలిచింది.మ్యాచ్ హైలైట్స్:న్యూజిలాండ్ ఇన్నింగ్స్: 50 ఓవర్లలో 300/8. డారిల్ మిచెల్ 84 రన్స్‌తో టాప్ స్కోరర్. భారత బౌలర్లలో హర్షిత్ రాణా, మొహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ రెండేసి వికెట్లు తీశారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
సోమవారం 12-01-2026

# సంపాదకీయం

## జాతుల సార్వభౌమత్వంపై సామ్రాజ్యవాద పంజా



యూరోపియన్ దేశాలు ఉభయ అమెరికా ఖండాలలోని స్వతంత్ర దేశాల వ్యవహారాలలో జోక్యం చేసుకోకూడదని, ఉభయ అమెరికాల్లో కొత్త వలసలకు పూనుకోకూడదని. జాతుల సార్వభౌమత్వంపై సామ్రాజ్యవాద పంజాయూరోపియన్ దేశాలు ఉభయ అమెరికా ఖండాలలోని స్వతంత్ర దేశాల వ్యవహారాలలో జోక్యం చేసుకోకూడదని, ఉభయ అమెరికాల్లో కొత్త వలసలకు పూనుకోకూడదని, ఇందుకు ప్రతిగా యూరోపియన్ వలసలలో గానీ, యూరోపియన్ రాజ్యాల అంతర్గత వ్యవహారాలలో గానీ తాము జోక్యం చేసుకోబోమని అమెరికా అయిదవ అధ్యక్షుడు జేమ్స్ మన్రో 1823లో ప్రతిపాదించారు. రెండు శతాబ్దాల అనంతరం అమెరికా 47వ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ జనవరి 2 అర్ధరాత్రి ఆ సుప్రసిద్ధ మన్రో సిద్ధాంతంలోని ప్రతి మౌలిక అంశాన్ని ఉల్లంఘించారు. దక్షిణ అమెరికా ఖండంలోని ఒక సార్వభౌమిక రాజ్యాన్ని దురాక్రమించేందుకు అమెరికా అపార సైనిక శక్తిని ఆయన ఉపయోగించారు. దురాక్రమించిన దేశ అధ్యక్షుడిని బంధించి, న్యూయార్క్‌కు తీసుకువచ్చి నేర విచారణా న్యాయస్థానంలో నిలబెట్టారు. ట్రంప్ తెగువకు ప్రపంచదేశాలు నివ్వెరబోయాయి.ట్రంప్ అమలుపరిచిన కొత్త మన్రో సిద్ధాంతం బుష్‌ట్రంప్ సిద్ధాంతంగా పిలిచేందుకు అర్హమైనది. వెనెజువెలా ఉదంతానికి సమాంతర ఘటనగా 1989లో పనామాలో అమెరికా జోక్యాన్ని చెప్పవచ్చు. అమెరికా నాటి అధ్యక్షుడు సీనియర్ జార్జి బుష్ ఆదేశాల మేరకు అమెరికా సైన్యం పనామాపై దండయాత్ర చేసి, పనామా సైన్యాలను ఓడించింది. పనామా అధ్యక్షుడు నోరియేగా తమ రాజధానిలోని వాటికన్ రాయబార కార్యాలయాన్ని శరణుజొచ్చారు. అయితే అంతిమంగా అమెరికా సైన్యానికి లొంగిపోక తప్పలేదు. అమెరికా దురాక్రమణ లక్ష్యం పనామాలో తమకు సానుకూలంగా ఉండే ప్రభుత్వాన్ని నెలకొల్పడమే. ఆ లక్ష్యం నెరవేరింది.ట్రంప్ ప్రకటనలను నిశితంగా పరిశీలిస్తే వెనెజువెలాలోని అపార చమురు సంపదపై నియంత్రణ సాధించే లక్ష్య పరిపూర్తికి మదురో బాధితుడు అయ్యాడన్నది స్పష్టమవుతున్నది. ప్రపంచంలో మరే దేశంలోనూ లేనంతగా చమురు నిల్వలు వెనెజువెలాలో ఉన్నాయి. తన చమురును ప్రధానంగా చైనాకు ఎగుమతి చేస్తూ ఆ దేశం నుంచి ఆయుధాలు, విదేశీ పెట్టుబడులను వెనెజువెలా దిగుమతి చేసుకొంటున్నది. మరే ఇతర దేశమూ, మరీ ముఖ్యంగా రష్యా, చైనాలు వెనెజువెలా చమురు సంపదను స్వాయత్తం చేసుకోకుండా అడ్డుకునేందుకు అమెరికా కృతనిశ్చయంతో ఉన్నది. ఆ చమురు నిక్షేపాలు పూర్తిగా తన నియంత్రణలో ఉండాలని అమెరికా పట్టుదలతో ఉంది. మదురోను పట్టుకున్న అనంతరం ట్రంప్ విలేఖర్లతో మాట్లాడుతూ, వెనెజువెలాలో చమురును ఉత్పత్తి చేసి, విక్రయించేందుకు అమెరికా కార్పొరేట్ కంపెనీలకు అనుమతినిచ్చినట్టు వెల్లడించారు.నికోలస్ మదురోను పట్టుకునేందుకు ఉద్దేశించిన నాలుగు గంటల 'ఆపరేషన్ అబ్సల్యూట్ రిజాల్వ్' అమెరికా సైనిక దళాల అపూర్వ శక్తి సామర్థ్యాలకు నిలువెత్తు నిదర్శనం. అధునాతన సాంకేతికతల తోడ్పాటుతో పటిష్ఠ ప్రణాళికతో అంతే దక్షతతో దానిని అమలుపరచడం ప్రపంచాన్ని అబ్బురపరిచింది. అర్ధరాత్రిపూట మరొక దేశంలోకి ప్రవేశించి, దేశాధ్యక్షుడిని బంధించి తీసుకురావడమనేది అమెరికా సేనలకు మాత్రమే సాధ్యమయ్యే పని. ప్రపంచ చరిత్రలో ఎప్పుడూ ఏ దేశానికీ లేని మహాశక్తిమంతమైన యుద్ధ యంత్రాంగం అమెరికాకే సొంతం. ఈ సైనికశక్తిని ఉపయోగించుకుని చైనా మినహా, మిగతా ప్రపంచమంతటిపై పెత్తనం చెలాయించడానికి అమెరికా ఆరాటపడడం ఆందోళన కలిగిస్తున్న విషయమే.'ఆపరేషన్ అబ్సల్యూట్ రిజాల్వ్'కు పూర్వమూ, పిమ్మట భారత్ అనుసరించిన వైఖరి ఏమిటనేది ఎవరికీ పట్టలేదు! ట్రంప్ ఇప్పటికే ఆపరేషన్ సిందూర్ విషయంలోనూ, రష్యా నుంచి చమురు కొనుగోళ్లు కొనసాగిస్తున్న విషయంలోనూ ప్రధాని మోదీని చిన్నబుచ్చే విధంగా పలుమార్లు మాట్లాడారు. ట్రంప్ వైఖరికి భయపడుతున్న కారణంగానే, వెనెజువెలా విషయమై మోదీ సర్కార్ విడుదల చేసిన ప్రకటనలో మదురో అరెస్ట్‌ను ఖండించనే లేదు. అసలు ఆ వ్యవహారంలో అమెరికా ప్రమేయాన్ని గురించి కూడా ప్రస్తావించనే లేదు. 'వెనెజువెలాలో 'ఇటీవలి పరిణామాల గురించి' ప్రస్తావిస్తూ 'అన్ని సమస్యలనూ సంబంధిత వ్యక్తులు చర్చల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలని' ఆ ప్రకటన సూచించింది. ఫుట్‌బాల్ మ్యాచ్‌లో స్కోర్ విషయమై నెలకొన్న వివాదంపై పెద్దమనిషి తరహా సలహా ఇస్తున్నట్టుగా ఆ ప్రకటన ఉన్నది! చెప్పవచ్చినదేమిటంటే, విశ్వగురు అనే ఘనతలకు పోతున్న భారత్ ప్రపంచ వ్యవహారాలలో తన ప్రాధాన్యాన్ని కోల్పోయింది. 'ఇండియా ఏమి చెప్పినా అది ఎటువంటి ప్రభావాన్నీ చూపదు' అని భారత మాజీ రాయబారి ఒకరు నిష్కర్షగా వ్యాఖ్యానించడం గమనార్హం.

# సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణానికి సర్దార్ పటేల్ సంకల్పమే కారణం



**న్యూఢిల్లీ, జనవరి 11 (పల్లె వెలుగు )**
రిప్రధాని మోదీ–1947 దీపావళి పర్యటనలో పటేల్ తీసుకున్న నిర్ణయం 1951లో భక్తులకు తెరచుకున్న ఆలయ ద్వారాలు జాతీయ సంకల్పానికి ప్రతీకగా సోమనాథ్: మనం దర్శిస్తున్న సోమనాథ్ ఆలయం వాస్తవ రూపం దాల్చడానికి మహానేత సర్దార్ వల్లభభాయి పటేల్ అచంచల సంకల్పమే ప్రధాన కారణమని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. 1947లో దీపావళి సమయంలో సోమనాథ్‌ను సందర్శించిన సర్దార్ పటేల్ ఆలయ స్థితిని చూసి చలించిపోయి, అక్కడ భవ్యమైన ఆలయాన్ని పునర్నిర్మించాలనే ప్రతిజ్ఞ చేశారని మోదీ గుర్తు చేశారు.ఆ ప్రతిజ్ఞే స్వాతంత్ర్యానంతర భారతదేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి బీజంగా మారిందని ప్రధాని పేర్కొన్నారు. 1951 మే నెలలో సోమనాథ్ ఆలయం భక్తులకు తెరచుకున్నప్పటికీ, ఆ ఘట్టాన్ని సర్దార్ పటేల్ ప్రత్యక్షంగా చూడలేకపోయారని మోదీ తెలిపారు. అయినప్పటికీ, ఆయన సంకల్పబలం, దూరదృష్టి ఈ ఆలయ సముదాయంలోని ప్రతి భాగంలో ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించారు.సోమనాథ్ ఆలయం కేవలం ఆధ్యాత్మిక క్షేత్రమే కాకుండా, దేశ ఆత్మగౌరవం, జాతీయ సంకల్పానికి ప్రతీకగా నిలుస్తోందని ప్రధాని మోదీ అన్నారు. సర్దార్ పటేల్ చూపిన మార్గం నేటి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని, భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడంలో ఆయన పాత్ర చిరస్మరణీయమని స్పష్టం చేశారు.

# క్రీడలతో స్నేహ భావం పెరుగుతుంది – ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



**రూరల్ జనవరి11(పల్లె వెలుగు ):**
క్రీడలతో స్నేహభావం పెరుగుతుందని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు ఆదివారం సూర్యాపేట మండల పరిధిలోని రామన్నగూడెం తండా లో గ్రామ సర్పంచ్ గూగులోతు రాజశేఖర్ దీప్లా నాయక్ గారి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన మండల స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం పాటు దృఢత్వాన్ని పెంపొందిస్తుంది .అలాగే స్నేహభావాన్ని అభివృద్ధి చెందుతుంది. విద్యార్థులు చిన్నప్పటినుండి చదువుతోపాటు క్రీడల్లో రాణించే విధంగా కృషి చేయాలని తెలిపారు .విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యం పొందే విధంగా తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు .ఈ కార్యక్రమం లో తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సర్పంచ్ కోరుకొప్పుల నరేష్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామడుగు నవీన్ చారి , గ్రామస్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచాన్ని బెదిరించే స్థాయికి ట్రంప్ రామకృష్ణ ఫైర్



**రూరల్ జనవరి11(పల్లె వెలుగు ):**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ పిచ్చోడి చేతిలో రాయిలాగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఒక దేశ అధ్యక్షుడి ఇంటిపై దాడి చేసి కిడ్నాప్ చేసే నీచ స్థితికి ట్రంప్ దిగజారారని షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రపంచాన్ని ఖమ్మం జిల్లా, సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ పిచ్చోడి చేతిలో రాయిలాగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఒక దేశ అధ్యక్షుడి ఇంటిపై దాడి చేసి కిడ్నాప్ చేసే నీచ స్థితికి ట్రంప్ దిగజారారని షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రపంచాన్ని బెదిరించాలనే దుస్సాహసానికి ట్రంప్ పాల్పడ్డారని ఆరోపణలు చేశారు. ఇంత జరుగుతున్నా.. ప్రధాని నరేంద్రమోదీ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తనను సంతృప్తిపరచాల్సిన బాధ్యత మోదీపై ఉందని డొనాల్డ్ ట్రంప్ ఇటీవల అన్నారని ప్రస్తావించారు. ఒకప్పుడు ప్రపంచ దేశాలకు నాయకత్వం ఇచ్చిన ఇండియా.. ఇప్పుడు మాట్లాడలేని పరిస్థితికి ఎందుకు దిగజారిందని నిలదీశారు. మోదీ పాలనలో ప్రపంచ దేశాల్లో భారతదేశానికి విలువ లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవాళ(గురువారం) ఖమ్మం జిల్లాలో రామకృష్ణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌కు వెళ్లారు. అక్కడ మీడియా సమావేశంలో మాట్లాడారు రామకృష్ణ.18న భారీ బహిరంగ సభ..ఖమ్మం నగరంలో ఈ నెల 18వ తేదీన సీపీఐ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీపీఐ జాతీయ నాయకులంతా ఈ బహిరంగ సభలో పాల్గొంటారని పేర్కొన్నారు. 18వ తేదీన నగరంలో భారీ ర్యాలీ నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా సంఘీభావంగా ఈ ర్యాలీలో పాల్గొంటారని పేర్కొన్నారు. సీపీఐ ఆవిర్భావం నుంచి పోరాటాల పంథా కొనసాగించిందని తెలిపారు. పేదలు, కార్మికుల హక్కుల కోసం ఎంతోమంది జైలుకు వెళ్లారని అన్నారు. దేశం కోసం సీపీఐ ఎన్నో త్యాగాలు చేసిందని ప్రస్తావించారు. వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పోరాటాల గడ్డ ఖమ్మంలో శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందని చెప్పుకొచ్చారు. ఈ నెల 19, 20, 21 తేదీల్లో ఖమ్మంలో జాతీయ కౌన్సిల్ సమావేశం ఉంటుందని తెలిపారు. 20వ తేదీ వామపక్ష పార్టీల జాతీయ నాయకులు ఆహ్వానించి సెమినార్ ఏర్పాటు చేశామని అన్నారు. 18వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరిగే ఈ సెమినార్‌కు ఎనలేని ప్రాధాన్యత ఉందని వివరించారు. ఈ సెమినార్‌లో వామపక్ష పార్టీలు పాల్గొంటాయని వెల్లడించారు. వామపక్ష పార్టీలు దేశంలో ఇతర పార్టీలను కలుపుకొని పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు రామకృష్ణ.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com